తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి
శనివారం 16 ఆగష్టు 2025
పేజీలు : 8
Follow :



## రాజకీయాలకు అతీతంగా జిల్లా

# సర్వతోముఖాభివృద్ధికి కృషి

### రాష్ట్ర నీటి పారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి

### సూర్యాపేటలో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** రాజకీయాలకు అతీతంగా సూర్యాపేట జిల్లా సర్వతోముఖాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నట్లు రాష్ట్ర నీటి పారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.సూర్యాపేట కలెక్టరేట్ లో శుక్రవారం నిర్వహించిన 79వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్పీ కె.నరసింహతో కలిసి మంత్రి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పోలీసులచే గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. ప్రజలందరికీ 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహాత్మా గాంధీజీ సారథ్యంలో సాగిన భారత స్వాతంత్ర్య పోరాటం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని, అహింసే అస్త్రంగా మహా సంగ్రామాన్ని గెలిచి ప్రపంచానికి సరికొత్త పోరాట పంథాను పరిచయం చేసింద న్నారు. మహాత్ముడి సారథ్యంలో బయట శత్రువులైన బ్రిటీషర్లపై యుద్ధం గెలిచిన మనం పండిట్ జవహర్ లాల్ నెహ్రూ సారథ్యంలో దేశ అంతర్గత శత్రువులైన పేదరికం, అసమానత లు, అస్పృశ్యత, అంటరానితనంపై పోరాటా నికి నాంది పలికామని అన్నారు.మనం సాధించుకున్న స్వాతంత్ర్యానికి అర్థం, పరమార్థం చేకూర్చే ప్రజాస్వామ్య పాలనకు పునాదులు వేసుకున్నామని తెలిపారు.ఈ పవిత్రమైన రోజున ఆ త్యాగధనులకు మనస్ఫూర్తిగా జోహార్లు అర్పిస్తూ, అట్టి మహ నీయుల స్ఫూర్తితో వారి అడుగుజాడల్లో నడుస్తూ, పూజ్య బాపూజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని నిజం చేయడంలో భాగంగా తెలంగాణ

మిగతా 9లో

# వీధి కుక్కల స్వైర విహారం

### ఒకే రోజు ఐదుగురుపై దాడి..

### భయాందోళనకు గురవుతున్న ప్రజలు..



**తుంగతుర్తి ఆగష్టు 15 (జనంసాక్షి)** వీధి కుక్కలు స్వైర విహారం చేసి గాయపరచడంతో ఆరుగురికి గాయాలైన సంఘటన మండల కేంద్రంలో శుక్రవారం చోటుచేసుకుంది వీధుల్లో స్వైర విహారం చేస్తూ.. వచ్చిపోయే వారిపై దాడి చేస్తూ గజగజ వణికిస్తున్నాయి. మండల కేంద్రంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఐసిడిఎస్ కార్యాలయంలో పనిచేసే ఓ మహిళా సిబ్బందిపై సుమారు 10 వీధి కుక్కలు దాడి చేయడంతో తీవ్ర గాయాలయ్యాయి. జెండా ఎగరవేసే పనిలో భాగంగా ఎదురుగా ఉన్న ఇసుకను తీసుకువచ్చే క్రమంలో ఆమెపై పది వీధి కుక్కలు ముప్పేట దాడి చేయడంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆమెను తోటి సిబ్బంది స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఈమెతో పాటు మరో ఐదుగురిపై దాడి చేసి గాయపరిచాయి వీరిలో ఎలగందుల వెంకన్న. లింగమ్మ . రవళి తదితరులపై దాడి చేసి గాయపరిచాయి గాయపడ్డ క్షతగాత్రులకు వైద్యం అందిస్తున్నట్లు డాక్టర్లు తెలిపారు.ఈ సందర్భంగా తుంగతుర్తి తహసిల్దార్ దయానందం ఐసిడిఎస్ సిడిపిఓ శ్రీజ ఆస్పత్రికి వెళ్లి ఆమెను పరామర్శించారు. వీధి కుక్కలు ఆమెతోపాటు మరో ఐదుగురుపై దాడి చేసినట్లు తెలిపారు. కుక్కల బెడదతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, కుక్కలను తరలించేందుకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి పర్యటనకు ఏర్పాట్లు

### హెలిపాడ్ స్థల పరిశీలన: ఎమ్మెల్యే జారే, ఓ ఎస్ డి నరేందర్, డీఎస్పీ అబ్దుల్ రెహమాన్



**చంద్రుగొండ, ఆగష్టు 15 (జనంసాక్షి):** ఈనెల 21న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవానికి రానున్న సందర్భంలో ఎమ్మెల్యే జారే ఆధ్వర్యంలో ప్రారంభోత్సవానికి ఎంపిక చేసిన ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన తోపాటు హెలిపాడ్ ఏర్పాట్ల స్థల పరిశీలనలో ఓ ఎస్ డి నరేందర్, డిఎస్పి అబ్దుల్ రెహమాన్, జిల్లా ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన అధికారి రవీందర్ నాథ్ లు పాల్గొన్నారు . దామరచర్ల సభా ప్రాంగణం పరిశీలించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగ కుండ తీసుకోవాల్సిన చర్యలను అధికారులతో సమీక్షించారు. రాష్ట్రంలోనే అశ్వరావుపేట నియోజకవర్గంలో వడివడిగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేసి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న చంద్రుగొండ మండలం బెండలపాడు ను ఎంపిక చేశారు. సుమారు 50 ఏళ్లకు పైగా స్లాబు లెవెల్ పూర్తి చేసుకొని ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నాయి. ఈనెల 21న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం జరగనుంది. రాష్ట్రవ్యాప్తంగా అదే రోజు ఇందిరమ్మ ఇళ్ళను ప్రారంభించనున్నారు. జూలూరుపాడు చుంచుపల్లి సిఐలు శ్రీలక్ష్మి, రాయల వెంకటేశ్వర్లు, ఎస్సై శివరామకృష్ణ కాంగ్రెస్ నాయకులు బోజ్యా నాయక్, అశ్వరావుపేట నియోజకవర్గం కాంగ్రెస్ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఫజల్ భక్ష్, జిల్లా దిశా కమిటీ సభ్యులు బొర్రా సురేష్,సారేపల్లి శేఖర్, సంక శంకర్, భోగిన బోయిన కోటేశ్వరరావు,బానోత్ రాములు, ఆలకుంట రాందాస్ తదితరులు పాల్గొన్నారు.



# జాతీయోద్యమ నాయకుల పోరాట ఫలితమే స్వాతంత్రం’

### విద్యార్థులు, యువత దేశభక్తిని చాటాలి

### కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

**కోదాడ, ఆగష్టు 15 (జనంసాక్షి):** జాతీయోద్యమ నాయకుల పోరాటఫలితమే భారతదేశానికి స్వాతంత్రం వచ్చిందని కోదాడ ఎమ్మెల్యే నలమాధ ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. 79వ స్వాతంత్ర దినోత్సవం వేడుకల సందర్భంగా, మహిళా మండలి, గ్రంథాలయం,

మిగతా14లో

# నాయకత్వ లక్షణాలు, సమయపాలన,జాతీయ పట్ల గౌరవం ఎన్సిసి తోనే సాధ్యం

○ఎన్ సి సి లో శిక్షణ పొందిన క్యాడేట్స్ తో సేవ కార్యక్రమలు చేసేందుకు ఎం.కే.ఆర్ ఎల్లప్పుడూ సిద్ధమే

○ఎంకేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమావత్ రవి





**దేవరకొండ, ఆగష్టు 15 (జనంసాక్షి)**
ఎంకేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) విద్యార్థులు కేవలం విద్యలోనే కాకుండా జాతీయస్థాయిలో భద్రత వ్యవస్థలోను అవసరమైన శిక్షణలో అద్భుతంగా రాణిస్తున్నారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామావత్ రవి అన్నారు. గురువారం ఎన్సీసీ విభాగం ఆధ్వర్యంలో 2025- 26 విద్యా సంవత్సర విద్యార్థులకు ఎన్సీసీ ఎన్రోల్మెంట్ (సెలక్షన్స్) నిర్వహించారు. ఈ సెలక్షన్స్ లో క్యాడేట్స్ శారీరక,దారుఢ్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం రిటైన్ టెస్ట్ నిర్వహించి, ఉత్తీర్ణులైన క్యాడెట్స్ 35 మందిని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపాల్ రమావత్ రవి తో పాటు, ఎన్సీసీ 31 బి నల్గొండ సుబేదార్ మేజర్( ఎస్ ఎం)మాధవరావు , సుబేదార్ కొమ్ము మల్లయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రవి, కళాశాల ఎన్సిసి కోటయ్య మాట్లాడుతూ ఎన్సీసీ శిక్షణ ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, సమయపాలన, జాతీయత పట్ల గౌరవం పెరిగిందని, ఈ శిక్షణలో భాగంగా విద్యార్థులు ఆయుధ వినియోగం, వ్యూహాత్మక దాడుల విధానాలు, శత్రు శిబిరాల ధ్వంసం వంటి ప్రాక్టికల్ ట్రైనింగ్ను కూడా పొందవచ్చు అని,మా కళాశాల విద్యార్థులు ఎన్ సి సి లో ప్రత్యేక శిక్షణ పొందిన క్యాడేట్స్ తో సేవ కార్యక్రమలు చేసేందుకు మా పాఠశాల ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎన్ సీసీ సిటీఓ జి కోటయ్య, అకాడమిక్ కోఆర్డినేటర్, సి లింగమయ్య, తో పాటు స్టాఫ్, ఎన్సీసీ క్యాడేట్స్ అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని వినియోగంలోకి తేవాలి

క్యాంప్ కార్యాలయంలో జాతీయ జెండా ఎగర వేయకపోవడం శోచనీయం: మల్లెపాక సాయిబాబా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి



**తుంగతుర్తి ఆగష్టు 15 (జనంసాక్షి)**
కోటి రూపాయల నిధులతో నియోజకవర్గ కేంద్రంలో నిర్మించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎమ్మెల్యే వినియోగించుకోకపోవడం శోచనీయమని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముందు మాట్లాడుతూ ఈ క్యాంపు కార్యాలయం ఏర్పాటు చేయాలని అఖిలపక్ష ఆధ్వర్యంలో ధర్నాలు ఉద్యమాలు చేశామని అన్నారు దీంతో తమపై పోలీసులు కేసులు నమోదు చేశారని ఇప్పటికీ కోర్టుల చుట్టూ తిరుగుతున్నామని అన్నారు కొట్లాడి సాధించి తెచ్చుకున్న ఎమ్మెల్యే క్యాబ్ కార్యాలయం నేడు జాతీయ జెండా ఎగరవేయకపోవడం విచారకరమన్నారు. ఇప్పటికే ఈ క్యాంపు కార్యాలయాన్ని గత ఎమ్మెల్యే ప్రస్తుతం ఎమ్మెల్యే ఇద్దరు ప్రారంభోత్సవం చేశారని అన్నారు. ప్రస్తుత క్యాంపు కార్యాలయము వినియోగించు కోకపోవడంతో అసాంఘిక శక్తులకు కార్యాలయంగా మారే ప్రమాదం ఉందని అన్నారు గత పాలకులు క్యాంపు కార్యాలయాన్ని తిరుమలగిరిలో ఏర్పాటు చేయాలని సంకల్పిస్తే తుంగతుర్తి ఆత్మగౌరవం కోసం పార్టీలకతీతంగా ఉద్యమం చేపట్టి అనేక కేసులను ఎదుర్కొని చివరికి తుంగతుర్తిలో క్యాంపు కార్యాలయాన్ని సాధించుకున్నా మన్నారు. కానీ సాధించుకున్న క్యాంపు కార్యాలయం వినియోగంలోకి రాకపోవడంతో ఇటు తుంగతుర్తి మద్దిరాల నూతనకల్ అర్వపల్లి మండలాల ప్రజలకు ఇబ్బందిగా ఉందని అన్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి కోటి రూపాయల నిధులతో నిర్మితమైన క్యాప్ కార్యాలయం వినియోగంలోకి వచ్చే విధంగా చూడాలని ఆయన కోరారు.

# సహకార సంఘాల పాలకవర్గాల పదవీకాలం పొడిగించడం పట్ల హర్షం

ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం



**తుంగతుర్తి ఆగష్టు 15 (జనంసాక్షి)**
రాష్ట్రంలో సహకార సంఘాల పాలకవర్గాల పదవీ కాలాన్ని పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ తుంగతుర్తి సింగిల్ ఇండో చైర్మన్ గుడిపాటి సైదులు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం సొసైటీ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేసిన అనంతరం సహకార సంఘాల పదవీ కాలాన్ని మరో ఆరు నెలలు పొడిగించిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క,రాష్ట్ర వ్యవసాయ, సహకారం శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్యే మందుల సామెల్, డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి ల చిత్రపటాలకు సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ గుడిపాటి సైదులు ఆధ్వర్యంలో పాలకవర్గం తో కలిసి శుక్రవారం క్షీరాభిషేకం చేశారు. పాలకవర్గం గడువును ప్రభుత్వం మరో ఆరు నెలలు పొడిగించడం పై పాలకవర్గ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ గుడిపాటి సైదులు మాట్లాడుతూ... రైతులకు మరో ఆరు నెలలు సేవచేసే అవకాశం ప్రభుత్వం కల్పిం చడం హర్షనీయమన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఈ పొడిగింపు కాలంలో రైతులకు మెరుగైన సేవలు అందిస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు మోడం శ్రీలత,యాదగిరి, రామచంద్రు,మజీదు, బిక్షం రెడ్డి, రామనరసమ్మ, ఇదప్ప, యాకయ్య, రవీందర్ రెడ్డి సొసైటీ ఇన్చార్జి కార్యదర్శి యాదగిరి, మహేష్,ఉమేష్, రైతులు పాల్గొన్నారు.



## శ్రీ జగదాంబమాత, సద్గురు సేవాలాల్ మహారాజ్ ఆలయ శంకుస్థాపన

**చింతపల్లి, ఆగష్టు 15(జనం సాక్షి)**
ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగిఉండాలని అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం చింతపల్లి మండల పరిధిలోని ప్రశాంతపూరి తండలో బంజారాల ఆరాధ్య దైవం శ్రీ జగదాంబ మాత, సద్గురు సంత్ సేవలాల్ మహారాజ్ ఆలాయ ఆలయ శంకుస్థాపన మహెూత్సవం కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ జగదాంబ మాత,సేవలాల్ మహారాజ్ ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు అందరూ సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో, సుభిక్షంగా ఉండాలని ఆయన తెలిపారు.దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్య నాయక్,కంకణాల వెంకట్ రెడ్డి, కుంభం శ్రీశైలం గౌడ్, అండేకర్ అశోక్,జగన్, తదితరులు ఉన్నారు.

## ఎందరో మహనీయుల త్యాగ ఫలితమే భారత స్వాతంత్ర్యం

## కొండమల్లేపల్లి సిఐ నవీన్ కుమార్



**కొండమల్లేపల్లి, ఆగష్టు 15 (జనంసాక్షి):**
కొండమల్లేపల్లి పోలీస్ స్టేషన్ లో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ నవీన్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సిఐ మాట్లాడుతూ దేశ ప్రజలందరికీ 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచ దేశాలలో అన్ని విధాలా బలమైన శక్తిగా భారతదేశం ఎదుగుతున్న తరుణమని ఇటువంటి సమయంలో దేశ సమగ్రతకు, భద్రతకు, ప్రగతికి సమైక్యంగా కృషి చేసేందుకు ఈ సందర్భంగా సంకల్పిద్దామని అన్నారు. ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు ఫలితంగా స్వాతంత్రం సిద్ధించిందనిస్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితమే నేడు మనం పీల్చుతున్న స్వేచ్ఛ వాయువులని వారి త్యాగాలను కొనియాడారు. ఈ వేడుకల్లో ఎస్ఐ అజ్మీరా రమేష్, పోలీసు సిబ్బంది, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ చేతులమీదుగా ప్రశంసాపత్రం అందుకున్న చింతలపాలెం ఎంపీడిఓ భూపాల్ రెడ్డి



చింతలపాలెం (జనంసాక్షి): భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా కలెక్టరేట్ నందు నిర్వహించిన వేడుకల్లో వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ సేవలందించిన అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు. దీనిలో భాగంగా చింతలపాలెం మండల పంచాయతీ అధికారిగా విధులు నిర్వహిస్తున్న నాగేళ్ల భూపాల్ రెడ్డి సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్,ఎస్పీ కె.నరసింహ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.అనంతరం భూపాల్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా స్థాయిలో గుర్తింపు రావడం పట్ల సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయనకు మండల అధికారులు,సిబ్బంది అభినందనలు తెలిపారు.

# సర్వీస్ 30 ఏండ్లు అవార్డులు 32



**అవమానాల నుంచి అవార్డులు అందుకునే స్థాయికి ఎదిగారు..**

**పేదరికంలో పుట్టి పేదలకు సేవ చేయడం గొప్పవరం..**

మణుగూరు, ఆగస్టు 15 (జనం సాక్షి): ఖమ్మం నేలకొండపల్లి మండలంలో పేదరికంలో పుట్టి ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి ఎంతో కష్టపడి ఉద్యోగం సంపాదించారు. ఉద్యోగం ఏజెన్సీ ప్రాంతం పినపాక మండలంలో రావడంతో మొదట భయం వేసింది ఆ తర్వాత భగవంతుడు దయ వల్ల పేదలకు సేవ చేసే అవకాశం వచ్చిందని సంతోష పడ్డాడు. నాలాంటి ఎంతో మంది పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తపనతో సేవలు చేస్తున్నారు..ఆ సేవలను గుర్తించి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్నతాధికారుల చేతుల మీదుగా 32 అవార్డులను ఆప్తాల్మిక్ ఆఫీసర్ గంజికుంట్ల సంజీవరావు అందుకున్నారు. వాటిలో జిల్లా కలెక్టర్ అవార్డ్స్ 16, ప్రాజెక్ట్ ఆఫీసర్ ఐటిడిఏ అవార్డ్స్ 7, రాష్ట్రస్థాయి అవార్డ్స్ 2, ఖమ్మం జిల్లా ఎస్పీ చేతుల మీదుగా అవార్డు1 జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నుంచి 4, నేషనల్ ప్రోగ్రాం ఫర్ కంట్రోల్ ఆఫ్ బ్లైండ్నెస్ అవార్డ్స్ 1 అందుకోవడం జరిగినది. గిరిజన ప్రాంతంలో వేల సంఖ్యలో నిరుపేదలైన అంధులను గుర్తించి వారికి 1075 ఉచిత కంటి ఆపరేషన్లు చేయించడం 32 అవార్డ్స్ అందుకోవడం జరిగింది. రాష్ట్రస్థాయిలో గొప్ప పేరు ఉన్న సరోజినీ దేవి కంటి ఆసుపత్రి వారు సంజీవరావు చేయించిన ఆపరేషన్ లను గుర్తించి సరోజినీ దేవి నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ వారు కూడా ఆయనకు అవార్డు అందించడం గొప్ప విషయం. ఖమ్మం జిల్లా ఎస్పీగా పని చేసిన శ్రీనివాసరావు అందులకు కంటిచూపులు ప్రసాదిస్తున్న సంజీవరావు సర్వీసెస్ ని గుర్తించి జిల్లాస్థాయి పోలీస్ అవార్డును సంజీవరావుకు ప్రధానం అందచేయడం విశేషం. ఖమ్మం జిల్లా కలెక్టర్ శశిభూషణ్ కుమార్ 5 సార్లు ఆయనకు అవార్డు ఇవ్వటం చరిత్రలో నిలిచిపోయే విధంగా మిగిలినది. భారతదేశ స్వాతంత్ర రజతోత్సవ వేడుకల్లో సంజీవరావుకు భద్రాద్రి జిల్లా కలెక్టర్ ఒకే రోజున రెండు అవార్డ్స్ ప్రధానం చేయడం జరిగినది. ఒకటి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మరొకటి టీ వి వి పి విభాగాల నుంచి అవార్డ్స్ అందుకోవడం జరిగినది. గత మూడు సంవత్సరముల నుండి ఏరియా హాస్పిటల్ మణుగూరు నందు 409 కంటి ఆపరేషన్లు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భద్రాచలం వారిచే 519 కంటి ఆపరేషన్లు, గత సంవత్సరం 1075 కంటి ఆపరేషన్లు చేయించి రాష్ట్రస్థాయిలోనే మెగా కంటి ఆపరేషన్ల శిబిరంగా నిలిచింది. ఇన్ని అవార్డ్స్ అందుకున్న సంజీవరావుని స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన ఆస్పత్రుల సమన్వయ అధికారి డాక్టర్ రవిబాబు, ఏరియా ఆసుపత్రి సూపరింటెండ్ డాక్టర్ సునీల్ ప్రశంసించారు. దీంతో పాటు పినపాక నియోజకవర్గంలో నిరుపేద కుటుంబాలకు కంటి వెలుగునిచ్చిన అపర సంజీవుడు.



## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు సన్మానం

**కొండమల్లేపల్లి, ఆగస్టు 15 (జనంసాక్షి):** మండల పరిధిలోని గుమ్మడవల్లి ప్రభుత్వ పాఠశాలలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులను ఉపాధ్యాయులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఆరుగురు విద్యార్థులకు డ్రీమ్ హౌమ్స్ తరుపున మెడల్స్ డిక్షనరీ ఎగ్జామ్ ప్యాడ్స్ బహుమతులు అందించిన ఇంజనీర్ షేక్ ఫయాజ్. అనంతరం విధి నిర్వహణలో అంకితభావంతో పని చేస్తూ ఉత్తమ సేవలు అందించిన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన ఉపాధ్యాయుడు శ్రీనివాస్ ను అభినందించింది శాలువ జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యురాలు రేణుక, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, యువజన నాయకులు శంకర్, గిరి, నరసింహా, శ్రీశైలం, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా అవార్డు అందుకున్న డి.పద్మా



**భువనగిరి రూరల్, ఆగష్టు 15(జనం సాక్షి )** భువనగిరి మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి గా పనిచేస్తున్న దాసరి పద్మా రెడ్డికి 79 వ స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమంలో జిల్లా ఉత్తమ పంచాయతీ కార్యదర్శి గా ప్రశంసా పత్రాన్ని గుత్తా సుఖేందర్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ అవార్డు నాకు రావడం చాలా ఆనందంగా ఉందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. నాగిరెడ్డిపల్లి గ్రామపంచాయతీలో చేస్తున్నం దుకు అవార్డు రావడం తో ప్రజలు కూడా హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు, జిల్లా అధి కారులు, స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేస్ చిస్తీ, మండల కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు.

## షార్ప్ స్వచ్ఛంద సంస్థ సర్వసభ్య సమావేశం అధ్యక్షురాలు డాక్టర్ ప్రమీల, ఫౌండర్ బర్రె సుదర్శన్

**భువనగిరి టౌన్: ఆగష్టు 15(జనం సాక్షి)** భువనగిరి పట్టణ కేంద్రంలోని స్థానిక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో షార్ప్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ ప్రమీల ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రిటైర్డ్ బి.డబ్ల్యు.ఓ,జ్యోతి పద్మ పాల్గొని షార్ప్ స్వచ్ఛంద సంస్థ గత సంవత్సర కార్యక్రమాలపై చర్చించారు. ముఖ్యంగా సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు వారి యొక్క మెరుగైన జీవన ప్రమాణాల కోసం అవసరమైన సామాజిక కార్యక్రమాలను నిర్వహించాలని అందులో భాగంగా గర్భిణీ స్త్రీలకు పలు జాగ్రత్తలు ఆహార పోషక విలువలను జీవిత,ఆర్థిక అభివృద్ధిపై సరైన సమావేశాలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. అనంతరం షార్ప్ స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ బర్రె సుదర్శన్ జన్మదిన సందర్భంగా డాక్టర్ ప్రమీల ఆధ్వర్యంలో బర్రె సుదర్శన్ తో కేక్ కట్ చేసి ఆయనకు ఆర్థిక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో షార్ప్ సంస్థ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రమీల, ఫౌండర్ బర్రె సుదర్శన్, ఎం.ఏ.ఎల్.ఎల్.బి శంకర్, పౌర హక్కుల సంస్థ నల్సార్ యూనివర్సిటీ సోషల్ వర్కర్ ప్రసాద్, సురపంగ శివలింగం, బట్టు రామచంద్రయ్య, రిటైర్డ్ ఎం.ఈ.ఓ బండారి రవివర్ధన్,రిటైర్డ్



ఏ.ఎస్. డబ్ల్యూ బర్రె యాదగిరి, రిటైర్డ్ ఎఫ్.సి.ఐ బర్రె ప్రకాష్ సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి): జిల్లా కేంద్రంలో శుక్రవారం భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు,వర్తక సంఘం ఆధ్వర్యంలో గాంధీ పార్క్ లో బొమ్మిడి రవీంద్రనాథ్, సూర్యాపేట పట్టణ దిగుమతి హమాలీ యూనియన్ కార్యాలయంలో పెద్దగట్టు లింగమంతుల స్వామి వారి దేవస్థాన చైర్మన్ పోలేబోయిన నర్సయ్య యాదవ్,పబ్లిక్ క్లబ్, వ్యవసాయ మార్కెట్ లో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, పబ్లిక్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, బీజేపీ నియోజకవర్గ కార్యాలయం, 42వ వార్డులో మున్సిపల్ మాజీ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల పోరాటాల ఫలితమే నేటి మన స్వాతంత్ర్య సంబరమన్నారు.దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన, శ్రమించిన మహాత్ములందరినీ స్మరించుకుంటూ త్యాగధనుల ఆశయాలను స్ఫూర్తిగా



తీసుకొని ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. ఈ వేడుకల్లో ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి, మాజీ ఎమ్మెల్యే దోసపాటి గోపాల్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్ గుప్తా,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్











కక్కిరేణి శ్రీనివాస్,జిల్లా గ్రంథాలయల కార్యదర్శి బాలమ్మ, లైబ్రేరియన్లు, సింగిరికొండ రవీందర్, మాజీ కౌన్సిలర్లు,అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ విభాగంలో ఉత్తమ సేవకు పురస్కారం

**టేకులపల్లి, ఆగస్టు15(జనంసాక్షి):**
తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా విద్యుత్ విభాగంలో ఉత్తమ సేవలందించిన అసిస్టెంట్ లైన్మెన్ ఉబ్బని శ్రావణ్ కుమార్ కు సేవా పురస్కార ప్రశంసా పత్రాన్ని అందించారు. టేకులపల్లి మండలంలోని సులానగర్ గ్రామానికి చెందిన ఉబ్బని శ్రావణ్ కుమార్ పాల్వంచ విద్యుత్ సబ్స్టేషన్లో అసిస్టెంట్ లైన్మెన్ గా విధులు నిర్వహిస్తున్నారు. అతని ఉత్తమ సేవలకు సేవ పురస్కారం లభించడంతో పాల్వంచ సబ్ స్టేషన్ లోని అధికారులు, తన తోటి సిబ్బంది, సులానగర్ గ్రామానికి చెందిన పలువురు ఆయన అభినందనలు తెలిపారు.

# కల్లూరులో ఘనంగా మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య జన్మదిన వేడుకలు

**కల్లూరు ఆగస్టు 15(జనంసాక్షి)**
బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య జన్మదిన వేడుకలను మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కల్లూరు పట్టణంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన మాజీ ఎమ్మెల్యే సండ్ర జన్మదిన వేడుకల సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ జెడ్పిటిసి లు కట్టా అజయ్ కుమార్, డాక్టర్ లక్కినేని రఘు, మేకల కృష్ణ, కల్లూరు సొసైటీ అధ్యక్షులు బోబోలు లక్ష్మణరావు, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పెడకంటి రామకృష్ణ ఆధ్వర్యంలో పలువురు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు అభిమానుల సమక్షంలో భారీ కేకును కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కార్యకర్తలు, నాయకులు, అభిమానులు బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ప్రభుత్వ, ఆసుపత్రిలో రోగులకు



పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొరకప్పు ప్రసాద్ , ఉబ్బన వెంకటరత్నం, పోట్రు కిరణ్ ,కొత్తపల్లి వెంకటేశ్వర్లు, చీలంశెట్టికిరణ్ కుమార్, బొక్క వెంకటేశ్వరరావు, నందిగాం ప్రసాద్, దేవరపల్లి భాస్కరరావు, రావి సూర్యనారాయణ, కళ్యాణపు కొండలరావు, పెద్ద బోయిన మల్లేశ్వరరావు, గంగవరపు వెంకటేశ్వరరావు, ఏనుగుల అంజి, నేపాల్ కృష్ణ, సరాబువెంకటేశ్వరరావు, పాలడుగు శంకరరావు , పుసులూరి శ్రీనివాసరావు, బానోతు కృష్ణ,పలువురు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఉత్తమ ఎస్ఐగా అవార్డు అందుకున్న అజ్మీరా రమేష్

**కొండమల్లేపల్లి, ఆగస్టు 15 (జనంసాక్షి):**
79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని విధి నిర్వహణలో అంకితభావంతో పని చేస్తూ, శాంతి భద్రతల పరిరక్షణ కొరకు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ పోలీస్ శాఖలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కొండమల్లేపల్లి ఎస్ఐ అజ్మీర రమేష్ జిల్లా ఉత్తమ ఎస్ఐ అవార్డును అందుకున్నారు. శుక్రవారం నల్గొండ జిల్లా కేంద్రంలో 79వ స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పి శరత్ చంద్ర పవార్ పాల్గొన్నారు. వారి చేతుల మీదుగా ఎస్ఐ అజ్మీరా రమేష్ ప్రజలకు ఉత్తమ సేవలందించినందుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ శాంతిభద్రత పర్యవేక్షణలో ఉత్తమ ప్రతిభను కనబరిచినం దుకు జిల్లా ఉత్తమ ఎస్ఐగా అవార్డును అందజేశారు. జిల్లా ఉత్తమ ఎస్ఐగా అవార్డు అందుకోవడంపై ఎస్ఐ అజ్మీరా రమేష్ తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ప్రజలకు సత్వర న్యాయం జరిగేందుకు తన వంతు కృషి చేస్తానని చెప్పారు. విధి నిర్వహణలో సహకరించిన అధికారులకు, స్టేషన్ సిబ్బందికి కృతజ్ఞతలు



తెలిపారు. అవార్డు అందుకున్న ఎస్ఐ అజ్మీరా రమేష్ కు సిఐ నవీన్ కుమార్, పోలీసు సిబ్బందితో పాటు మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల మండల అధికారులు, వివిధ పార్టీల ముఖ్య నాయకులు స్థానిక ప్రజలు తదితరులు అభినందనలు వ్యక్తం చేశారు.



# మలిదశ ఉద్యమ జ్వాల.. శ్రీకాంత్ చారి
## ఘనంగా శ్రీకాంత్ చారి జయంతి వేడుకలు..

**తుంగతుర్తి ఆగస్టు 15 (జనం సాక్షి)**
తెలంగాణ రాష్ట్ర సాధనలో బాలి దశ ఉద్యమ జ్వాల శ్రీకాంత్ చారి అని టిఆర్ఎస్ జిల్లా నాయకుడు గుండె గాని రాములు గౌడ్ అన్నారు శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మలిదశ ఉద్యమ అమరుడు శ్రీకాంత్ చారి జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆత్మబలిదానం చేసి తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానుభావుడు అని అన్నారు. ఆయన చేసిన ఆత్మబలిదానంతో తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తిన ఎగిసి ఢిల్లీ పీఠాన్ని కదిలిచ్చిందని అన్నారు ఆయన చేసిన ఆత్మ బలిదానాన్ని తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మరువరని అన్నారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు గోపగాని రమేష్. గోపగాని శ్రీను. మ ట్టిపల్లి వెంకట్. వెంకన్న ఈరోజి తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలి..
## జూనియర్ సివిల్ జడ్జి మొహమ్మద్ గౌస్ పాషా..

**తుంగతుర్తి ఆగస్టు 15 (జనంసాక్షి)**
దేశ స్వాతంత్రం కోసం కృషిచేసిన స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలని తుంగతుర్తి జూనియర్ సివిల్ కోర్టు జడ్జి మహమ్మద్ గౌస్ పాషా అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జూనియర్ సివిల్ కోర్టు ఆవరణలో స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసి మాట్లాడారు దేశం కోసం మాత్మ గాంధీ పండిట్ జవహర్లాల్ నెహ్రూ వల్లభాయ్ పటేల్ సుభాష్ చంద్రబోస్ భగత్ సింగ్ లాంటి నేతలు ఎంతోమంది తమ ధనాన్ని తమ కాలాన్ని, జ్ఞానాన్ని చివరికి తమ ప్రాణాలను అర్పించి మనందరికీ స్వేచ్ఛ స్వాతంత్రాన్ని ఇచ్చారు అని అన్నారు వారందరికీ మన జీవితాంతం రుణపడి ఉండాల్సిందే వారి నుండి త్యాగాలను జ్ఞానాన్ని స్వీకరించి మనం దేశంలో బలహీన వర్గాలకు పేదవారికి న్యాయం అందేలా చూడాలని అన్నారు దేశ స్వాతంత్ర ఉద్యమంలో న్యాయవాదులు పోషించిన పాత్ర మర్చిపోలేనిది అని అన్నారు . ఈ దేశంలో న్యాయ వ్యవస్థ ప్రజలను ప్రభుత్వాలను నైతిక విలువలు పాటించే విధంగా చట్టబద్ధమైన పాలన అందించే విధంగా చర్యలు తీసుకుంటా ఉంది. అని అన్నారు పేదవాడికి సత్వర న్యాయం అందించాల్సిన అవసరం ఉందని తెలిజేశారు. ఈ మేరకు బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏ జ్ఞాన సుందర మాట్లాడుతూ న్యాయవాదులుగా మనమంతా ప్రజలకు సేవనందించడంలో ముందు భాగాన ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ కారింగుల వెంకటేశ్వర్లు. జనరల్ సెక్రెటరీ పర్వీన్ వజీర్ , సీనియర్ న్యాయవాది కుమారస్వామి చంద్రపాల్ . సెకరెటరీ రవికుమార్ . కోశాధికారి సతీష్ న్యాయవాదులు ప్రతాప్ . వజీర్ . హరిచరణ్ నాగరాజు తో పాటు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.





**ఖమ్మం జిల్లా ఉత్తమ సంక్షేమ అధికారి గా కె. రాంగోపాల్ రెడ్డి**

ఖమ్మం, ఆగష్టు 15 (జనం సాక్షి)
ఖమ్మం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ఆయా శాఖల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు అవార్డులు ప్రశంస పత్రాలు అందజేస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే శుక్రవారం 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చేతుల మీదుగాఖమ్మం జిల్లా మహిళా అభివృద్ధి, శిశు వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ,జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి కి ఉత్తమ అధికారిగా ఆయన అందించిన ఉత్తమ సేవలకు గాను ప్రశంసా పత్రాన్ని ఆయన అందుకున్నారు

# రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



తుంగతుర్తి లో ఘనంగా 79 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు..



79స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్ర గ్రంథాలయం భువనగిరిలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవైస్ చిస్తి జాతీయ పతాకాన్ని ఆవిష్కరణ చేసినారు.



79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని దేశ త్యాగమూర్తుల త్యాగాలను స్మరించుకుంటూ కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం పట్టణ అధ్యక్షుడు సముద్రాల ధనయ్య, ప్రధాన కార్యదర్శి దాచేపల్లి నరేందర్, కోశాధికారి కర్నాటి శ్రీనివాస్ ఇతర ఆర్యవైశ్య సంఘం సభ్యుల సమక్షంలో జాతీయ జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు. జనంసాక్షి @ కొండమల్లేపల్లి.



79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని దేశ త్యాగమూర్తుల త్యాగాలను స్మరించుకుంటూ కొండమల్లేపల్లి విద్యుత్ డివిజన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జాతీయ పతాక ఆవిష్కరణ చేసిన డివిజనల్ ఇంజనీర్ సిహెచ్ విద్యాసాగర్. అనంతరం వారు మాట్లాడుతూ మన స్వేచ్ఛ కోసం రక్తం చిందించిన మహావీరుల అడుగు జాడల్లో నడుస్తూ దేశ అభివృద్ధికి ప్రతి పౌరుడు కృషి చేయాలని తెలిపారు. వారివెంట విద్యుత్ శాఖ అధికారులు ఉన్నారు.

జనంసాక్షి @ కొండమల్లేపల్లి.




నాటి అమరుల త్యాగాలే నేటి స్వాతంత్ర్య ఫలాలు అని జిల్లా క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి శంకర్ అన్నారు. శుక్రవారం భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎంజీ రోడ్డు లోని గండూరి బ్రదర్స్ వద్ద ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు.అమరులను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా కార్యదర్శి మొరిశెట్టి కోటేశ్వరరావు, సూర్యాపేట పట్టణ క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్,పట్టణ కార్యదర్శి సింగిరికొండ రవీందర్, కర్నాటి సురేందర్, ఈగ వెంకటేశ్వర్లు, కోమలి యాదగిరి, అనంతుల రాజా, దూలం నగేష్, పిఆర్వో పాపని యాదిగిరి, తేలుకుంట్ల వెంకన్న, గుంటి మధుసూదన్, ఎలగందుల గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):



79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ కార్యాలయం లో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుంటుపల్లి శ్రీనివాసరావు,కొణిదెన శ్రీనివాస్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.



చంద్రుగొండ మండలంలో వాడవాడలా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలలో జెండా ఆవిష్కరించి మిఠాయిలు పంపిణీ చేశారు.



కోదాడ లో వాడవాడలా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలలో జెండా ఆవిష్కరించి మిఠాయిలు పంపిణీ చేశారు.



జిల్లా కేంద్రంలోని నిర్మల హాస్పిటల్ రోడ్డు గాయత్రి టవర్స్ లో గల సూర్యాపేట సెంట్రింగ్ యూనియన్ కార్యాలయంలో శుక్రవారం భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

సూర్యాపేట ప్రతినిధి. (జనంసాక్షి):



79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా అమృత్ సరోవర్ పథకంలో భాగంగా టేకులపల్లి మండలం గొల్లపల్లి, ప్రగల్లపాడు, కోయగూడెం గ్రామ పంచాయతీలలో ఉన్న చెరువు కట్టల పై జాతీయ పతాకాన్ని ఎంపీడీవో మల్లేశ్వరి ఎగురవేశారు.



నిజంసాగర్ మండలంలోని మల్లూరు గ్రామంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను గ్రామస్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి సంతోష్ జండా ఆవిష్కరణ చేశారు.



## పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ

**చంద్రుగొండ, ఆగస్టు 15(జనంసాక్షి):**
పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చంద్రుగొండ మండలం మద్దుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 85 మంది విద్యార్థులకు బ్యాగులు వాటర్ బాటిల్స్ నోట్ బుక్స్ ప్లేట్స్ పెన్నులు కంపాస్ బాక్సులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సుంద్రు విజయ్ మల్లయ్య శేషగిరి తన్నీరు వెంకటేశ్వరరావు,పాఠశాల హెచ్ఎం, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా హెల్త్ సూపర్వైజర్ రామారావుకు ప్రశంస పత్రం అందజేత..

**కల్లూరు ఆగస్టు 15(జనం సాక్షి)**
కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న గుండపనేని రామారావు కల్లూరు డివిజన్ పరిధిలో ఉత్తమ హెల్త్ సూపర్వైజర్ గా ఎంపికై జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ చేతుల మీదుగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం ఖమ్మం లో జరిగిన కార్యక్రమంలో అవార్డు ప్రశంస పత్రం అందుకున్నారు . కల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలో హెల్త్ సూపర్వైజర్ గా పని చేస్తూ వైద్య ఆరోగ్య శాఖలో క్షేత్రస్థాయిలో ఆయన అందించిన సేవలకు గాను అవార్డును ప్రధానం చేశారు. తమ ఆసుపత్రి పరిధిలో పనిచేసే హెల్త్ సూపర్వైజర్ రామారావును ఉత్తమ ఉద్యోగిగా ఎంపిక చేసి స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో అవార్డు అందజేయటం పట్ల వైద్యాధికారి డాక్టర్ నవ్య కాంత్ వైద్య సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.






## రవీంద్రనాథ్ కు ఉత్తమ ఉద్యోగి అవార్డు

**ఖమ్మం, (జనంసాక్షి) :**
టిజిఎస్ఆర్టిసి ఖమ్మం రీజియన్ పరిధిలోని సత్తుపల్లి డిపోలో ఏడిసి గా పనిచేస్తున్న మేరుగు రవీంద్రనాథ్ ఉత్తమ ఉద్యోగి అవార్డుకు ఎంపికయ్యాడు. అవార్డును స్వతంత్ర దినోత్సవం సందర్భంగా ఖమ్మంలోని ఆర్టీసీ రీజనల్ కార్యాలయంలో ఆర్ ఎం సరిరామ్ చేతుల మీదగా శుక్రవారం అందుకున్నాడు. విధుల పట్ల రవీంద్రనాథ్ కనబరిచే శ్రద్ధ, అంకిత భావాన్ని గుర్తించిన ఉన్నతాధికారులు ఆయనను ఈ అవార్డుకు ఎంపిక చేశారు. ఆర్టీసీ అభివృద్ధికి రవీంద్రనాథ్ తనవంతు కృషి చేస్తున్నాడు అనడంలో అతిశయోక్తి లేదు. ఉన్నతాధికారులు ఇచ్చే ఆదేశాలను పాటిస్తూ, సంస్థ అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్నాడు. ఆయన సేవలను గుర్తించిన అధికారులు ఈ అవార్డుకు ఎంపిక చేశారు. రవీంద్రనాథ్ కు ఉత్తమ ఉద్యోగి అవార్డు రావడం పట్ల ఆర్టీసీ ఉద్యోగులు, పలువురు స్నేహితులు సంతోషం వ్యక్తం చేస్తూ అభినందిస్తున్నారు.



## ఢిల్లీ వేడుకలలో కోదాడ విద్యార్థి!

**కోదాడ, ఆగస్టు 15 (జనం సాక్షి):**
ఢిల్లీలో జరిగిన 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్న కోదాడ విద్యార్థి బాణాల స్మరణ్ రెడ్డి .కేంద్ర రక్షణ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్విజ్ పోటీలలో పాల్గొని అత్యుత్తమ ప్రతిభను కనబరచినందుకుగాను ఢిల్లీ ఎర్రకోట లో జరిగే స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ఆహ్వానించడం జరిగింది. . ఢిల్లీ ఎర్రకోటలో ప్రధాని నరేంద్ర మోడీ జెండా ఆవిష్కరణ ప్రసంగాన్ని దగ్గరగా వీక్షించిన బాణాల స్మరణకు పాఠశాల యాజమాన్యం, అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే సండ్ర జన్మదిన వేడుకలు

**పెనుబల్లి, ఆగస్ట్ 15 (జనంసాక్షి)**
సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య జన్మదిన వేడుకలు పెనుబల్లి మండల బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెనుబల్లి మాజీ ఎంపీటీసీ, బి ఆర్ఎస్ మండల నాయకులు కోటగిరి సుధాకర్ బాబు నివాస గృహంలో మండల నాయకులు భారీ ఎత్తున కేక్ కట్ చేసి సండ్ర జన్మదిన వేడుకలు కార్యకర్తల, అభిమానుల మధ్య కోలాహలంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు కనగాల వెంకటరావు, పలువురు నాయకులు సండ్ర చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ, ఆయన మంచితనాన్ని కొనియాడుతూ ఆయనపై అభిమానాన్ని చాటుకున్నారు, కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి చెక్కిలాల మోహన్ రావు, కనగాల సురేష్



బాబు, చెలికాని నీలాద్రి బాబు, మందడపు అశోక్ కుమార్, కొప్పుల గోవిందరావు, నరుకుల్ల రాధాకృష్ణ, టీవి రామారావు, పరసా రాంబాబు, గౌస్, పెనుబల్లి నాయకులు బొర్రా వెంకటేశ్వర్లు, తావు నాయక్, జిల్లెల్ల వెంకటేశ్వర్లు, బండి వెంకటేశ్వర్లు, కొప్పుల రాంబాబు, మల్లెల సతీష్, బజ్జూరి గోపి,చిన్నారి, పొట్లపల్లి నాగప్రసాద్, చీపు శ్రీను, చీపు లక్ష్మారావు, బెజవాడ కోటి స్వామి, పానెం నాగేశ్వరావు, మద్దెల బాలకృష్ణ,కోటి,వంగా యాలాద్రి, జానీ, తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ వీరభద్రానికి ఉత్తమ సేవా పురస్కారం

### ఆర్ఐ సౌజన్య, ఆఫీస్ సబార్డినేట్ రాంబాబుకు ఉత్తమ సేవ పురస్కారాలు

**టేకులపల్లి, ఆగస్టు 15 (జనంసాక్షి):**
టేకులపల్లి మండలంలో విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను తహసిల్దార్ లంకపల్లి వీరభద్రం, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సౌజన్య, తహసిల్దార్ ఆఫీసు సబార్డినేట్ రాంబాబులకు ఉత్తమ సేవ ప్రశంసా పత్రాలు లభించాయి. ఈ మేరకు స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా కొత్తగూడెంలో శుక్రవారం జరిగిన వేడుకల్లో వ్యవసాయ శాఖ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతులు మీదుగా వారు ఈ పురస్కారాలను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు. వారికి ఉత్తమ సేవా పురస్కారాలు రావడం పట్ల మండలంలోని పలువురు అభినందనలు తెలిపారు.



## అటవీ రక్షణ మనందరి బాధ్యత

### ఎంఈఓ ఉండేటి ఆనంద్ కుమార్

**చంద్రుగొండ, ఆగస్టు 15(జనంసాక్షి):**
అటవీ రక్షణ మనందరి బాధ్యతని అన్నపురెడ్డిపల్లి ఎంఈఓ ఉండేటి ఆనంద్ కుమార్ తెలిపారు. ఆగస్టు 15 సందర్భంగా ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ బి పాటిల్ ఆదేశాల మేరకు విద్యార్థులు సేకరించిన విత్తనాలను ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి అడవిలో చెల్లారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కావూరి మహాలక్ష్మి, ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ వ్యవసాయ కళాశాల నిర్మాణానికి స్థల పరిశీలన

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హుజూర్ నగర్, ఆగస్టు 15 (జనంసాక్షి):** హుజూర్ నగర్ లో ప్రభుత్వ వ్యవసాయ కళాశాల ఏర్పాటుకి మున్సిపాలిటీ పరిధిలోని మగ్దుం నగర్ వద్ద సర్వే నంబర్ 1041 ప్రభుత్వ భూములు, మేళ్లచెర్వు పరిధిలోని పాల గట్టు వద్ద ప్రభుత్వ భూములను, పాలకీడు మండలం గుండ్లపాడు రెవిన్యూ పరిధిలోని ప్రభుత్వ భూములను తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఉగాది పర్వదినాన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హుజూర్ నగర్ నియోజకవర్గానికి ప్రభుత్వ వ్యవసాయ కళాశాలను మంజూరు చేస్తునట్లు హామీ ఇచ్చారని, దానిలో భాగంగానే వ్యవసాయ కళాశాల నిర్మాణానికి స్థల పరిశీలన చేయటం జరిగిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ మూడు స్థలాలపై అగ్రికల్చర్ యూనివర్సిటీ అధికారులు పరిశీలించటం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాసులు, తహసిల్దార్లు నాగార్జున రెడ్డి, కమలాకర్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## నలుగురు పేకాటరాయుళ్ళు అరెస్టు

**చింతపల్లి, ఆగస్టు 15(జనం సాక్షి)**
పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేసిన సంఘటన చింతపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై ముత్యాల రామ్మూర్తి తెలిపిన వివరాలు ప్రకారం మండల పరిధిలోని వింజమూరు గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారు. అని సమాచారం మేరకు చింతపల్లి ఎస్సై తన సిబ్బందితో కలిసి రైడ్ చేయగా నలుగురు వ్యక్తులు పట్టుబడి చేసినారు. ఇద్దరు వ్యక్తులు పారిపోయినారు, నలుగురు వద్ద నుండి మూడు మోటార్ సైకిల్లు, ఐదు సెల్ ఫోన్లు మరియు 2500 రూపాయల నగదు స్వాధీనం చేసుకుని అట్టి వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



పంద్రాగస్టు సందర్భంగా 79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సంస్థాన్ నారాయణపురం బిజెపి మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం ముందు స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.



భూదాన్ పోచంపల్లి లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించిన తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి

## చెప్పులు కుట్టే వికలాంగ వ్యక్తితో జాతీయ జెండావిష్కరణ

**సంస్థాన్ నారాయణపురం. ఆగస్టు 15. ( జనం సాక్షి):** చెప్పులు కుట్టువాని సేవకు ఈ దేశం అప్పు పడ్డది" అని గుఱ్ఱం జాషువా గారన్నట్లు ఆ చెప్పులు కుట్టే వికలాంగ వ్యక్తితో జాతీయ జెండావిష్కరణ చేయించి గౌరవించుకోవడం జరిగింది. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సంస్థాన్ నారాయణపూర్ మండలం సర్వేల్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ముందు గ్రామ మాదిగ విద్యార్థి, యువజనుల ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ జెండావిష్కరణ కార్యక్రమం గ్రామంలో చెప్పులు కుట్టే వికలాంగ వ్యక్తి కట్టెల రమేష్ గారితో నిర్వహించి గౌరవించుకోవడం జరిగింది. 79 ఏళ్ల స్వతంత్ర భారతంలో దళితులపై ఇంకా అనేకమైన అవమానాలు, హత్యలు, హత్యాచారాలు కొనసాగుతూనే ఉన్నాయి. మహనీయులు కలగన్న అవమానాలు, అసమానతలు, దోపిడీ పీడనలు లేని నిజమైన స్వతంత్ర భారతం కోసం అందరం కలిసి కట్టుగా ముందుకెళ్లాలని రాజ్యాంగ ఫలాలు అందరికి న్యాయంగా దక్కాలని ఈ సందర్భంగా విద్యార్థి యువజనులు కోరారు. ఈ కార్యక్రమంలో కట్టెల లింగస్వామి, పండి రాకేశ్, కట్టెల ప్రదీప్, బోయ అనిల్, కట్టెల ప్రశాంత్, కట్టెల విజయ్, మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.





సూర్యాపేట పట్టణంలోని కిరాణా అండ్ ఫాన్సీ మర్చంట్స్ అసోసియేషన్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సంఘ అధ్యక్షులు వెన్న రామచంద్రారెడ్డి. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వెంపటి రమేష్, ప్రధాన కార్యదర్శి పాలవరపు నరసింహారావు, కోశాధికారి చల్లా విశ్వనాథం, పాలవరపు వెంకటేశ్వర్లు, వీరవెల్లి రామ్మూర్తి, గునక నరసయ్య, గన్నారపు లక్ష్మీ నరసయ్య, సంఘ నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



కనగల్లు లో ని తహసిల్దార్ కార్యాలయం వద్ద జెండా ఎగరవేస్తున్న తహసిల్దార్ పద్మ





కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ,ప్రైవేట్, స్వచ్ఛంద వర్తక వాణిజ్య సంస్థల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల్లో నిర్వహించిన ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.

# ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ఎమ్మెల్యే.. బిఎల్ఆర్

**మిర్యాలగూడ, ఆగస్టు 15 (జనం సాక్షి)**

79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా పలు చోట్ల వేడుకల్లో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్ తో కలిసి జాతీయ జెండా ఆవిష్కరించారు. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో జెండా ఎగుర వేశారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ తో జాతీయ జెండా ఆవిష్కరణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవం హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. దేశానికి స్వాతంత్రంకై చేసిన పోరాటం ఉద్దేశాలను ఆశయాలను గుర్తుచేసుకుంటూ వారి ఆశయాల సాధనకు కృషి చేయాల్సిన బాధ్యత మన అందరికీ ఉందన్నారు. మహాత్మా గాంధీ చెప్పినట్టుగా ఎప్పుడైతే మహిళలు అర్ధరాత్రి ఒంటరిగా తిరుగుతారో అప్పుడే దేశానికి నిజమైన స్వాతంత్రం వచ్చినట్టన్నారు. స్వపరిపాలన కొనసాగించినప్పుడే నియోజకవర్గానికి సుపరిపాలన అందుతుందన్నారు. దేశ భక్తి అంటే సామాజిక బాధ్యత , ప్రతి ఒక్కరిలో సామాజిక బాధ్యత ఉండాలని అన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధిలో ప్రతిఒక్కరూ బాధ్యతగా భాగస్వామ్యులు కావాలని కోరుకుంటున్నానన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



















## కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**సంస్థాన్ నారాయణపురం ఆగస్టు 15. ( జనం సాక్షి):**

స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు కారంటోత్ శ్రీను నాయక్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో త్రివర్ణ పథకాన్ని ఎగరవేసి జనగణమన గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,మండల నాయకులు,కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి డాక్టర్ నరేష్ మామిడి

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**



జిల్లా కేంద్రంలోని వెన్నెల ఆసుపత్రి ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని వెన్నెల ఆసుపత్రి వైద్యులు డాక్టర్ నరేష్ మామిడి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఫ్రీడమ్ చెకప్ ద్వారా ఈ నెల 13, 14, 15వ తేదీలలో ఉచిత ఓపి సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. ఈ నెల 14న ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన 30 మంది వలస కార్మికులకు ఉచితంగా ఓపి, చికిత్స, ల్యాబ్, మందుల సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. ఎందరో మహనీయుల కృషి ఫలితంగానే బ్రిటిష్ వలస పాలకుల నుంచి భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని పేర్కొన్నారు. వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెన్నెల ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్లు బయ్యా నారాయణ, బయ్యా దయాకర్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొంపెల్లి చిన్న బడికి మధ్యాహ్నం భోజన ప్లేట్ల పంపిణీ పూర్వ విద్యార్థి గోలి అనిల్



**మునుగోడు ఆగస్టు15 (జనం సాక్షి):**

మునుగోడు మండల పరిధి కొంపెల్లి మండల ప్రాథమిక పాఠశాల కు పూర్వ విద్యార్థి గోలి అనిల్ 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు 60 భోజనం ప్లేట్లను బహుకరించారు. ఈ కార్యక్రమంలో వెదిరే విజయేందర్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ బోయపర్తి రాములమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి గౌస్ బాబా,ఉపాధ్యాయులు గడ్డం వెంకటయ్య బోయపల్లి శ్రీకాంత్,అన్నమేరి,యం. మరియ,మాజీ ఎస్ఎంసి చైర్మన్,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



**79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్బంగా మర్రిగూడ మండల పార్టీ కార్యాలయం లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించిన మర్రిగూడ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామదాసు శ్రీనివాస్**

# రాజకీయాలకు అతీతంగా జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కృషి

## రాష్ట్ర నీటి పారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి





రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం మన జిల్లాలో అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, పథకాల ప్రగతిని తెలిపేందుకు సంతోషిస్తున్నట్లు తెలిపారు.ప్రజా ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించిన 48 గంటల్లోనే మహాలక్ష్మీ పథకం కింద ఆడబిడ్డలకు ఆర్టీసీలో ఉచిత రవాణా సౌకర్యాన్ని కల్పించామన్నారు.ఈ పథకం కింద ఆడబిడ్డలకు రూ.6790 కోట్లు ఆదా అయిందని, ఇటీవలే 200 కోట్ల జీరో టికెట్ల మైలురాయిని దాటడం తమ విజయాలలో మరో మైలురాయి అని అన్నారు.రాష్ట్రంలో ఆడబిడ్డల సంక్షేమం, అభివృద్ధి కోసం తమ ప్రభుత్వం మొత్తంగా 46689 కోట్లు సమకూర్చిందని తెలిపారు.మహాలక్ష్మి పథకంలో బాగంగా జిల్లాలో ఇప్పటి వరకు మొత్తం 3.48 కోట్ల మంది మహిళా ప్రయాణికులు ఉచిత ప్రయాణాన్ని పొంది రూ.191.78 కోట్ల మొత్తాన్ని ఆదా చేసుకోవడం జరిగిందని అన్నారు.రూ. 500 కు వంట గ్యాస్ పథకం ద్వారా జిల్లాలో 4 లక్షల 5 వేల 898 మంది వినియోగదారులకు 5 లక్షల 52 వేల 43 సిలిండర్లు పంపిణీ చేయబడ్డాయని,ఇందుకు గాను సబ్సిడీ మొత్తం రూ.15 కోట్ల 26 లక్షలు లబ్ధిదారులకు అకౌంటు ద్వారా జమ అయినట్లు తెలిపారు.రాష్ట్రములో 7178 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి చివరి గింజ వరకు ధాన్యం కొన్నామని,సన్నాలకు క్వింటాల్ కు రూ.500 బోనస్ ఇస్తున్నామని, ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నామని తెలిపారు.జిల్లాలో 2024-25 యాసంగి నందు 7266 మంది రైతుల వద్ద మొత్తం 50816 మెట్రిక్ టన్నుల సన్న వడ్లను కొనుగోలు చేసి రూ. 25 కోట్ల 41 లక్షల వ్యయం గల బోనస్ ను రైతుల ఖాతాలో జమచేయడం జరిగిందన్నారు.70 ఏళ్లుగా పీడీఎస్ వ్యవస్థ పేద ప్రజల ఆహార భద్రతకు భరోసా ఇస్తోందని,అదే స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం ఉగాది నుంచి సన్న బియ్యంపంపిణీని ప్రారంభించామన్నారు.రాష్ట్రం లో 13 వేల కోట్ల రూపాయల వ్యయంతో, 3 కోట్ల 10 లక్షల మందికి సన్నబియ్యం అందిస్తున్నామని చెప్పారు.

జిల్లాలో 3 లక్షల 26 వేల 57 ఆహారభద్రతా కార్డుదారులకు జూన్, జూలై, ఆగస్టు నెలలకు గాను 18 వేల 766 మెట్రిక్ టన్నుల బియ్యం పంపిణీ చేశామన్నారు.రేషన్ కార్డు ప్రజల ఆత్మగౌరవానికి మరో ప్రతీక, ఒక భరోసా... భావోద్వేగమన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఏడాది జూలై 14న జిల్లాలోని తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరిలో సీఎం రేవంత్ రెడ్డి నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించడం జరిగిందన్నారు. పదేళ్ల తర్వాత చేతిలో రేషన్ కార్డుతో... రేషన్ షాపుల వద్ద సందడి కనిపిస్తోందని,

ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 36 వేల 812 కొత్త రేషన్ కార్డులను జారీ చేశామన్నారు.జిల్లాలో 2024-25 యాసంగి నందు 163 ఇందిరా క్రాంతి మహిళా సంఘాలు, 144 ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘాలు,15 మెప్మా సెంటర్ల,14 రైతు ఉత్పత్తిదారుల సంస్థ కొనుగోలు కేంద్రాలు మొత్తం 336 కొనుగోలు కేంద్రాల ద్వారా 3 లక్షల 36 వేల 847 మెట్రిక్ టన్నుల వరి ధాన్యంను 59273 మంది రైతుల నుండి కొనుగోలు చేసి రూ.783 కోట్లు రైతుల బ్యాంకు ఖాతా లోకి జమ చేయడం జరిగిందని వివరించారు.ఇందిరమ్మ రైతు భరోసా"కింద ఎకరాకు రూ.12 వేల పెట్టుబడి సాయం ప్రకటించామని,పరిమితులు లేకుండా ప్రతి రైతుకు ఈ పథకం కింద సాయం చేశామని తెలిపారు.జూన్ 16న ప్రారంభించి కేవలం తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు.రాష్ట్రంలోని 7011184 మంది రైతులకు ఈ సాయం అందించామన్నారు.గత ఏడాది ఆగస్టు 15న రైతు రుణమాఫీకి శ్రీకారం చుట్టామని రాష్ట్రంలోని 25 లక్షల 35 వేల మంది రైతులకు, రూ.20,616 కోట్ల రుణమాఫీ చేసి,ఈ దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం రాయని కొత్త చరిత్ర రాశామన్నారు. ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా, గత పాలకుల పాపాలు శాపాలై వెంటాడుతున్నా... రైతుల విషయంలో రాజీ పడలేదని . తెలంగాణ రైతును రుణ విముక్తి చేసి, దేశంలో అత్యధిక పంట పండిచే దిశగా ప్రోత్సహించామని తెలిపారు.జిల్లాలో 2024-25లో ఇప్పటి వరకు 817 మంది చనిపోయిన రైతుల నామినీలకు రూ.35 కోట్ల రూపాయల సొమ్ము చెల్లించినట్లు తెలిపారు.జిల్లాలో ఆయిల్ పామ్ మొక్కలు, తోట యాజమాన్యం ఖర్చులు, డ్రిప్ ఇరిగేషన్ కొరకు ఎకరాకు గరిష్టంగా రూ.50,918 రాయితీగా అందిస్తున్నదని తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో మన జిల్లాలో 4885 ఎకరాలలో ఆయిల్ పామ్ తోటలు పెట్టించడం జరిగినదని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరమునకు 116 మంది రైతులకు 468 ఎకరాలలో ఆయిల్ పామ్ మొక్కలు నాటించడం జరిగిందని అన్నారు.జిల్లాలో మొత్తముగా 5 లక్షల 85 వేల 464 ఎకరాల ఆయకట్టు కలదని అన్నారు.రూ.33 కోట్ల 83 లక్షలతో పాలకీడు మండలం, బెట్టతండా వద్ద గల మూసి నదిపై బెట్టతండా ఎత్తిపోతల పథకము, రూ.47 కోట్ల 64 లక్షలతో కోదాడ మండలం, రెడ్ల కుంట గ్రామం వద్ద గల పాలేరు వాగు నుండి రెడ్లకుంట మేజర్ కాలువకు రెడ్లకుంట ఎత్తిపోతల పథకమును ఏర్పాటు చేయు పని మంజూరైనదని, రూ.5 కోట్ల 30 లక్షలతో అనంతగిరి మండలం, శాంతినగర్ గ్రామం వద్ద పాలేరు వాగుపై గల ఉత్తమ్ పద్మావతి ఎత్తిపోతల పథకమును పునరుద్ధరణ చేయు పని, రూ.37 కోట్ల 70 లక్షలతో చింతలపాలెం మండలం వద్ద గల నక్కగూడెం ఎత్తిపోతల పథకంలో గల పంపులు, మోటర్లకు మరమ్మత్తులు చేయుట, శిదిలమైన పీఎస్సీ పైపు లైన్ స్థానములో ఎంఎస్ పైపు లైన్ ఏర్పాటు చేయు పనులు మంజూరైనవని తెలిపారు.ఈ 4 పనులు టెండర్ల దశలో ఉన్నాయని,రూ. ఒక కోటి 3 లక్షల తో హుజూర్ నగర్, కోదాడ నియోజకవర్గం లో గల చిన్న ఎత్తి పోతల పథకాలు ఆపరేషన్ అండ్ మెన్టేనెన్స్ గురించి పనులు మంజూరు అయ్యాయని, ఇట్టి 2 పనులు టెండర్ల దశలో ఉన్నాయన్నారు.చింతలపాలెం మండలం, బుగ్గ మాధవరం గ్రామం వద్ద చివరి ఆయకట్టు రైతులకు నీరు అందించుటకు రాజీవ్ గాంధీ ఎత్తి పోతల పథకం పని మంజూరు అయినదని ఇట్టి పనికి సంబందించిన అంచనాలు సాంకేతిక అనుమతి దశలో ఉన్నదని తెలిపారు.నాగార్జునసాగర్ ఎడమ కాలువ లైనింగ్ పనులకు రూ. 29 కోట్లు, ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ లైనింగ్ పనులకు రూ.184 కోట్ల 60 లక్షలు, జానపాడు బ్రాంచ్ కెనాల్ లైనింగ్ పనులకు రూ.52 కోట్ల 11 లక్షలు నిధులు మంజూరైనట్లు తెలిపారు.జానపాడు బ్రాంచ్ కెనాల్ ఎత్తిపోతల పథకము కొరకు రూ.173 కోట్లు మరియు ఆర్-9 ఎత్తిపోతల పథకము కొరకు రూ.8 కోట్ల 45 లక్షలు నిధులు మంజూరుతో ఈ పనులు పురోగతిలో ఉన్నయన్నారు.ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ ఎత్తిపోతల పథకం కొరకు రూ. 1,541 కోట్ల నిధులు మంజూరయ్యాయని, అమరవరం ఎత్తిపోతలు, రేవూరు, బుగ్గమాదరం ఎత్తిపోతలు, ఎల్-27, ఎల్-29 ఎత్తిపోతలు, చింతలపాలెం మండలం, మట్టంపల్లి మండలం, గరిడేపల్లి మండలం పథకాలకు సంబందించిన మరమ్మతు పనుల కొరకు రూ. 7 కోట్ల 15 లక్షల నిధులు మంజూరుతో ఈ పనులు పురోగతిలో ఉన్నయన్నారు.

రూ. 88 కోట్ల 76 లక్షలు అంచనా వ్యయంతో మూసీ ప్రాజెక్టు కాలువల ఆధునీకరణ పనులలో ఇప్పటివరకు రూ. 56 కోట్ల 17 లక్షల రూపాయల పనులు జరిగాయని, మిగిలిన పనులు పురోగతిలో ఉన్నయని పేర్కొన్నారు.20 చెక్ డ్యామ్ లకు రూ.124 కోట్ల 47 లక్షలు మంజూరు కాగా పనులు పురోగతిలో ఉన్నయని, రూ.120 కోట్లు మంజూరుతో 19 చెక్ డ్యామ్ లు పూర్తి చేసినట్లు వివరించారు తొలి విడతగా రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని, అవన్నీ శరవేగంగా నిర్మాణాలు జరుగుతున్నాయని, దీనికి రూ.22500 కోట్లు వెచ్చిస్తున్నామని తెలిపారు. గ్రీన్ ఛానెల్ లో నిధులు విడుదల చేస్తున్నామని ఒక్క ఏడాదిలో నాలుగు లక్షల 50 వేల ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయబోతున్నామన్నారు.

జిల్లాలో 12 వేల 868 ఇళ్లు మంజూరు చేయబడ్డాయని, ఇప్పటివరకు 1050 ఇండ్లు వివిధ దశలలో నిర్మాణములో ఉన్నాయని, వాటికి 22 కోట్ల రూపాయలు లబ్ధిదారుల ఖాతాలో జమ చేయడం జరిగిందని

తెలిపారు.హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో రామస్వామి గుట్ట వద్ద సింగిల్ బెడ్ రూమ్ ఇండ్లు 2160 నిర్మాణము, మిగిలి పోయిన పనుల నిర్మాణము పూర్తి చేయుట కొరకు రూ. 74 కోట్ల 80 లక్షలు మంజూరయ్యాయని, ఇప్పటి వరకు 1792 ఇండ్లు పూర్తి కాబడి మిగిలినవి పురోగతిలో ఉన్నాయని తెలిపారు.రాష్ట్రంలో వ్యవసాయానికి ఉచిత విద్యుత్ లో భాగంగా 29 లక్షల పంపు సెట్లకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని దీని కోసం రూ.16 వేల, 691 కోట్ల సబ్సిడీని విద్యుత్తు సంస్థలకు చెల్లిస్తున్నామని తెలిపారు.జిల్లాలో గృహ జ్యోతి పథకం క్రింద జనవరి 2025 నుండి ఇప్పటి వరకు ఒక లక్ష 83 వేల 170 మంది లబ్ధిదారులకు రూ.39 కోట్ల 29 లక్షలు సబ్సిడీతో ఉచిత కరెంటు సరఫరా చేయడం జరుగుతుందని అన్నారు.ప్రభుత్వం జిల్లాలో సామాజిక భద్రతా పథకం క్రింద వికలాంగులు, వృద్ధాప్య, వితంతు, ఒంటరి మహిళ, కల్లుగీత, చేనేత కార్మికులకు, ఏఆర్టీ, ఫైలేరియా, డయాలసిస్ వంటి మొత్తం ఒక లక్ష 43 వేల 367 మంది పెన్షనర్లకు 2025-26 ఆర్థిక సంవత్సరమునకు గాను రూ.64 కోట్ల 81 లక్షల పెన్షన్లను అందించుట జరుగుచున్నదని, వీటిలో దివ్యాంగుల పెన్షనర్లకు రూ. 4016, అర్హత కలిగిన ఇతర పెన్షనర్లకు రూ.2,016 అందించబడుతుందని తెలిపారు.మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా స్వయం ఉపాధి పొందుట కొరకు 14 రకాల ఆదాయ అభివృద్ధి కార్యక్రమములో భాగముగా 3669 యూనిట్లకు గాను రూ.2 కోట్ల 30 లక్షల నిధులు ఎన్ఆర్ఎల్ఎం నుండి మంజూరయ్యాయని తెలిపారు.జిల్లాలో ఒక లక్ష 34 వేల జాబ్ కార్డులు పొంది 2 లక్షల 25 వేల మంది పని చేయగా 28 లక్షల 12 వేల పనిదినాలు కల్పించడం జరిగిందని, దీనికి గాను ఇప్పటి వరకు రూ.72 కోట్ల 49 లక్షలు చెల్లించగా సామాగ్రి కూర్పునకు గాను రూ. 41 కోట్ల 44 లక్షలు చెల్లించడం జరిగిందన్నారు.ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు 1,424 సంఘాలకు రూ.176 కోట్ల ఋణాలు అందించడం జరిగిందని పేర్కొన్నారు.12717 మహిళా స్వయం సహాయక సంఘాలకు రూ. 36 కోట్ల 79 లక్షల ఋణ రాయితీని సంఘాల ఖాతాలో జమ చేయడం జరిగిందని అన్నారు.స్త్రీ నిధి పథకం క్రింద రూ. 19 కోట్ల 45 లక్షలు ఇప్పటి వరకు మంజూరు చేయడం జరిగిందన్నారు.లోన్ భీమా ద్వారా 58 మందికి 88 లక్షల రూపాయలు, ప్రమాద భీమా ద్వారా 6గురికి 6 లక్షల రూపాయలు పంపిణి చేయడం జరిగిందని తెలిపారు.ఈ విద్యా సంవత్సరంలో గతంలో మూతబడిన 7 పాఠశాలలను రీ-ఓపెన్ చేయడం జరిగిందని తెలిపారు.జిల్లాలో అమ్మ ఆదర్శ

పాఠశాలల కింద 584 పాఠశాలలు కాగా 560 పాఠశాలల పనులు పూర్తి చేయడం జరిగిందని, మిగిలిన పాఠశాలలు పురోగతిలో ఉన్నాయని అట్టి పాఠశాలలకు రూ. 20.40 కోట్లు మంజూరు కాబడి రూ. 14 కోట్ల 50 లక్షలు ఖర్చు చేసినట్లు వివరించారు.గడ్డిపల్లి, సీతారాంపురం, తొండ గ్రామము నందు నూతనంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ మంజూరు చేయడం జరిగిందని ,అంచనా విలున ఒక్కంటికి 200 కోట్ల చొప్పున మొత్తం 600 కోట్లు మంజూరు కాబడినవని తెలిపారు.భూ భారతి చట్టం అమలులోనికి తీసుకురావడం ద్వారా జిల్లాలో రెవెన్యూ సదస్సులను ప్రతిష్టాత్మకంగా నిర్వహించి రైతుల నుండి స్వీకరించిన 47477 అర్జీలలో, ఇప్పటివరకు 10556 అర్జీలను విచారణ పూర్తి చేసి 1161 రైతులను అర్హులుగా గుర్తించనైనదని తెలిపారు.ఆరోగ్య శ్రీ పరిధిని రూ.5 నుండి 10 లక్షలకు పెంచడం జరిగిందని, జిల్లాలో గడిచిన ఏడాది కాలంలో 20 వేల 63 మందికి శస్త్ర చికిత్సలు అందించగా, ఇందుకు గాను రూ.23 కోట్ల 41 లక్షలు ఖర్చు చేయడం జరిగిందని వివరించారు.ప్రభుత్వం వైద్యంకు ప్రాముఖ్యతనిస్తూ జిల్లాలో బోధన ఆసుపత్రి నిర్మాణం, నర్సింగ్ కళాశాల భవనము, క్రిటికల్ కేర్ బ్లాక్, నూతన కేంద్ర ఔషధ గిడ్డంగి భవనం, ప్రాంతీయ వైద్యశాల భవనములు, ఆసుపత్రి మరమ్మతులు మరియు నూతన పల్లె దవఖానాల నిర్మాణముల కొరకు రూ.

338 కోట్ల 45 లక్షలు నిధులు మంజూరై పనులు పురోగతిలో ఉన్నయని వివరించారు.ఇరిగేషన్ శాఖ ద్వారా జిల్లాలో తక్కువ ఖర్చుతో లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ లు నిర్మించి ఎక్కువ ఆయకట్టు ని సాగులోకి తెచ్చామని అన్నారు.సన్న వడ్లకి రూపాయలు 500 బోనస్ ఇచ్చి గత వానకాలం, యాసంగి సీజన్ లలో అత్యధిక ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు.కోదాడకు జవహర్ నవోదయ విద్యాలయం, హుజూర్ నగర్ కి వ్యవసాయ కళాశాల మంజూరు చేయటం జరిగిందని స్థల సేకరణ పూర్తి అయితే పనులు ప్రారంభిస్తామని పేర్కొన్నారు.తుంగతుర్తి నియోజకవర్గానికి దేవాదుల ద్వారా నీరు ఇచ్చి సస్యాశ్యామలం చేస్తామని అన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.స్వాతంత్ర్య సమరయోధులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి.రాంబాబు,జడ్పీ సిఈఓ వివి అప్పారావు, ఆర్డీఓ వేణు మాధవ్, పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి,జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మనస్తాపంతో పురుగుల మందు తాగి యువతి మృతి



**గుండాల,ఆగస్టు15(జనం సాక్షి)**
వివిధ కారణాలతో నిశ్చితార్థం చేడిపోవడంతో గుండాల మండలనికి చెందిన చీమలగూడెం గ్రామంలోని యువతి పురుగుల మందు తాగి మృతి చెందింది.గుండాల ఎస్సై సైదా రహూఫ్ తెలిపిన వివరాల ప్రకారం మండలం లోని చీమలగూడెం గ్రామానికి చెందిన అరెం గౌతమి (22)గ్రామానికి చెందిన ఓ యువకుడితో ఆరు నెలల క్రితం పెళ్లి సంబంధం కుదిరింది. నిశ్చి తార్థం జరిగే క్రమంలో వివిధ కారణాలతో ఆగి పోయింది. కాగా అప్పటినుంచి తీవ్రమైన మన స్తాపంతో ఉంది. శుక్రవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య కు పాల్పడింది.. గమనించిన కుటుంబ సభ్యులు గుండాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వైద్యం అందిస్తుండగానే మృతి చెందింది. ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఇల్లందు తరలించారు. సకాలంలో వైద్యం అందలేదని కుటుంబ సభ్యుల ఆరోపన పురుగుమందు తాగి యువతిని ఆసుపత్రికి తీసుకరాగా ఇద్దరు వైద్యాధికారులు లేరని, సకాలంలో వైద్యం అందలేదని దీంతో మృతి చెందిందని కుటుంబ సభ్యులు ఆరోపిం చారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆసుపత్రికి వచ్చిన వైద్యులు జెండా ఆవిష్కరించి మద్యాన వెళ్లిపోయారుజ ఈ క్రమంలోనే యువతినీ ఆసుపత్రికి తీసుకవచ్చారు. స్టాప్నర్సు పరీక్షిస్తుండగానే అప్పటికే మృత్యువాతపడింది. అయితే వైద్యులు ఉన్నట్లయితే వైద్యం అందించేవారని కుటుంబ సభ్యులు వాపోయారు. ఏజెన్సీలో ప్రస్తుత సీజన్లో అందుబాటులో ఉండాల్సిన వైద్యులు, సిబ్బంది. లేకపోవడంతో కుటుంబ సభ్యులు వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఇన్చార్జి తహసిల్దార్ అనిల్ కుమార్ జాతీయ జెండాని ఆవిష్కరించి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.
తిరుమలగిరి (సాగర్) (జనంసాక్షి)



చింతపల్లి మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా చేశారు.తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో రమాకాంత్ శర్మ జెండాను. ఎగరవేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సుజాత, జాతీయ జెండా ఎగరవేశారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై రామ్మూర్తి ,ఆధ్వర్యంలో జెండా ఎగరవేశారు.అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మండలంలోని పలు కార్యాలయాలలో , ప్రభుత్వ ,ప్రైవేటు పాఠశాలలో ఏర్పాటు చేసిన జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ హర్షద్, ఆర్ఐ సునిత, రెవిన్యూ సిబ్బంది, ఎంపీడీవో సిబ్బంది, పోలీస్ సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి జిల్లా కార్యాలయంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అధ్యక్షులు ఉట్కూరు అశోక్ గౌడ్

**భువనగిరి, ఆగష్టు 15(జనంసాక్షి)**
భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యాలయం నందు 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఉట్కూరు అశోక్ గౌడ్ జాతీయ జెండా ని ఆవిష్కరించడం జరిగింది. యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజలకు మరియు కార్యకర్తలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.అదేవిధంగా జిల్లా కార్యాలయంలో నూతన జిల్లా కమిటీని ఏర్పాటు చేస్తూ వారికి నియామక పత్రాలను అందజేయడం జరిగింది.ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్ మాట్లాడుతూ నూతన కమిటీకి శు భాకాంక్షలు తెలియజేస్తూ పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ జిల్లా అధ్యక్షులు శ్రీ పాశం భాస్కర్ మరియు కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేస్తూ వారికి మార్గనిర్దేశం చేశారు.యాదాద్రి భువనగిరి జిల్లా నూతన కమిటీ వివరాలు ఈ విధంగా ఉన్నాయి జిల్లా ఉపాధ్యక్షులుగా వేముల నరేష్, జైనపల్లి శ్యాంసుందర్ రెడ్డి , పట్నం శ్రీనివాస్, గూడూరు నరోత్తం రెడ్డి, పన్నాల చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు కొప్పుల యాదిరెడ్డి, చందా మహేందర్ గుప్త, కాదూరి అచ్చయ్యకార్యదర్శులు వైజయంతి, కామిటికారి కృష్ణ, తడిసిన మల్లారెడ్డి, మేడి కోటేష్, లక్ష్మీనారాయణ కోశాధికారి సోమ నరసయ్య, జిల్లా కార్యాలయ కార్యదర్శి మంగు నర్సింహ్మారావు , జిల్లా ఐటి ఇంచార్జ్ వెంకటేష్ గౌడ్, జిల్లా మీడియా కన్వీనర్ ఆకుతోట రామకృష్ణ సోషల్ మీడియా కో కన్వీనర్ సుధా గాని ఉదయ్ కిరణ్, అదేవిధంగా ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నవారు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతంశెట్టి రవీందర్, సీనియర్ నాయకులు చందుపట్ల వెంకటేశ్వరరావు, సుర్వి



శ్రీనివాస్ పట్టణ అధ్యక్షుడు రత్నపురం బలరాం జిల్లా ప్రధాన కార్యదర్శులు ఉడుత భాస్కర్, రాళ్ల బండి కృష్ణ చారి, జనగాం నరసింహ చారి, కోటి రమేష్ కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షుడు శంకర పట్టణ ఉపాధ్యక్షుడు కొల్లోజు శ్రవణ్ భువనగిరి మండల అధ్యక్షుడు చిరుక సురేష్ రెడ్డి క్యాసాని శ్రీనివాస్ కొలిచెలిమి మల్లికార్జున్ ఉషా కిరణ్ దాసరీ స్వామి తదితరులు పాల్గొనడం జరిగింది.

# కల్లూరులోఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

కల్లూరు ఆగస్టు 15(జనం సాక్షి)
కల్లూరు మండలం లోని ప్రజలు.భారతదేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. కల్లూరు సబ్ కలెక్టర్ %డ% సబ్ డివిజనల్ మెజిస్ట్రేట్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు. తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ పులి సాంబశివుడు జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. కల్లూరు మున్సిపాలిటీ కార్యాలయంలో మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరరావు, స్థానిక పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐ జర్పుల వెంకటేశ్వర్లు జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపర్డెంట్ డాక్టర్ రమేష్ . మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓ పత్తిపాటి నివేదిత, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో చంద్రశేఖర్. రైతు వేదిక ప్రాంగణంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి దీపిక, ,పశు వైద్యశాలలో డాక్టర్ మమత, . జాతీయ పథకాన్ని ఎగరవేశారు. కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి ప్రభాకర్ జాతీయ పథకాన్ని ఎగరవేశారు. పంచాయతీరాజ్ డివిజన్ కార్యాలయంలో డి ఈ రాంబాబు జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. కల్లూరు లోని విశాల సహకార పరపతి సంఘం కార్యాలయంలో సంఘం అధ్యక్షులు బోబోలు లక్ష్మణరావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు పోలీస్ డిపార్ట్మెంట్ ఎస్సై దుద్దుకురి హరిత, ఏఎస్ఐలు ఎం వి ఆర్ చారి, జరపల వెంకటేశ్వర్లు పోలీస్ సిబ్బంది, డిప్యూటీ తాసిల్దార్ జంగం బాబ్జి ప్రసాద్, రెవెన్యూ ఆర్ఐలు ఉమామహేశ్వరరావు , సుజాత, జూనియర్ అసిస్టెంట్ ఉబ్బన నాగేశ్వరరావు, పంచాయతీరాజ్ డిఇ రాంబాబు, కల్లూరు మున్సిపాలిటీ మేనేజర్ నంది శెట్టి నాగేశ్వరరావు , కల్లూరు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ నవ్య కాంత్ , మౌనిక, అఖిల, సొసైటీ సీఈఓ బీరవెల్లి శ్రీనివాసరావు,మార్కెట్ కమిటీ కార్యాలయం సిబ్బంది,కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ లక్కినేని కృష్ణ, సంతాన వేణుగోపాలస్వామి ఆలయ చైర్మన్ దారా రంగ, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆళ్లకుంట నరసింహారావు, మాజీ వార్డు సభ్యులు బొల్లం రామారావు, భాగం ప్రభాకర్ చౌదరి, ప్రముఖ సివిల్ కాంట్రాక్టర్ తల్లపురెడ్డి అనిమిరెడ్డి, నోటి కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ ధారావత్ మోహన్ , కల్లూరు మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు గుడిద బిక్షం బాబు, పొన్నూరు వెంకటేశ్వరరావు, పెద్ద బోయిన శ్రీను , దామాల రాజు, సురేష్ బాబు, కాంతారావు, బొల్లం శంకర్, జంగం నరసింహారావు, ముస్లిం మైనారిటీ నాయకులు అబ్దుల్ హబీబ్, షేక్ బాజీ బాయ్,పలువురు పుర ప్రముఖులు, మాజీ జెడ్పిటిసిలు డాక్టర్ లక్కినేని



రఘు, మేకల కృష్ణ, మాజీ ఎంపీపీ జొన్నలగడ్డ గోపాలస్వామి, మాజీ వార్డు సభ్యులు కొత్తపల్లి వెంకటేశ్వర్లు, మెకానిక్ వెంకటేశ్వర్లు, వివిధ సామాజిక వర్గాలకు చెందిన ప్రజలు , రాజకీయ ప్రముఖులు మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## టేకులపల్లి మండలంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**టేకులపల్లి,ఆగస్టు 15 (జనం సాక్షి):**
ఆగస్టు 15 సందర్భంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు టేకులపల్లి మండలంలో ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలలో, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల నాయకులు మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయాలలో, గ్రామాలలో ఫోటా పోటీగా గద్దెలపై జాతీయ జెండాలను ఎగరవేస్తూ ఘనంగా జరుపుకున్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో మల్లీశ్వరి , తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ వీరభద్రం , టేకులపల్లి పోలీస్ స్టేషన్లో సర్కిల్ ఇన్స్పెక్టర్ బత్తుల సత్యనారాయణ, కే ఓ సి ప్రాజెక్టు కార్యాలయంలో ప్రాజెక్ట్ మేనేజర్, బేతంపూడి సొసైటీ కార్యాలయంలో చైర్మన్ లక్కి నేని సురేందర్, మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నూతన కార్యాలయాన్ని మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ ప్రారంభించి మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. బోడు రోడ్డు సెంటర్లో కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ జెండాను ఎగరవేశారు. మండలంలోని వాడవాడల వివిధ పార్టీలకు చెందిన గద్దెలపై పోటాపోటీగా మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలలు జెండాలను ఎగురవేసి పిల్లలకు స్వీట్లు పంపిణీ చేశారు.





## జిల్లా మిషన్ కోఆర్డినేటర్ (డిహెచ్ఈడబ్ల్యూ) ఎస్ డి సమ్రీన్‌కు ఉత్తమ సేవా పురస్కారం

**చింతకాని , ఆగష్టు 15 (జనంసాక్షి)**
79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చేతుల మీదుగా జిల్లా మహిళా అభివృద్ధి, శిశు వికలాంగుల , వయోవృద్ధుల సంక్షేమ శాఖ కార్యాలయం లో జిల్లా మిషన్ కోఆర్డినేటర్ (డిహెచ్ఈడబ్ల్యూ) ఎస్ డి సమ్రీన్ అందించిన ఉత్తమ సేవలకు గాను ప్రశంసా పత్రాన్ని ఆమె అందుకున్నారు.

## పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**టేకులపల్లి, ఆగస్టు 15(జనంసాక్షి):**
స్వాతంత్ర దినోత్సవం రోజున టేకులపల్లి మండలంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపన, నూతన గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించారు.ముత్యాలంపాడు క్రాస్ రోడ్,చుక్కాలబోడు,బద్దు తండా, తుమ్మల చెలక,పెట్రాం చెలక, ఎర్రాయి గూడెం,మొక్కం పాడు, బోడు, రాంచేంద్రునిపేట, పాతర్లగడ్డ,కొప్పురాయి,బర్లగూడెం గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు.
ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మల్లీశ్వరి,ఎంపీవో జక్కుల గణేష్ గాంధీ,సీఐ బత్తుల సత్యనారాయణ, టేకులపల్లి,బోడు ఎస్సైలు రాజేందర్,శ్రీ కాంత్, కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



స్థానిక వ్యాపారుల దుకాణాలను ఆదరించాలని, వారి వద్దనే మనకు అవసరమైన సరుకులను, వస్త్రాలను కొనుగోలు చేయాలని సూర్యాపేట పట్టణ కాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్ అన్నారు.శుక్రవారం భారత స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా అసోసియేషన్ భవనం వద్ద జరిగిన వేడుకల్లో ఆయన జాతీయ జెండాను ఎగరవేశారు.

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి)



**79 వ స్వాతంత్ర దినోత్సవము సందర్భంగా తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా శాఖ నూతనంగా కార్యాలయం ఏర్పాటు చేసుకొని నేడు జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.**



## భారతదేశ అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రార్థనలు : పాస్టర్ సునీల్ కుమార్

కొండమల్లేపల్లి, ఆగస్టు 15 (జనంసాక్షి): హెూరేబు పెంతేకోస్తు మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో శుక్రవారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా పట్టణంలో దేశ భక్తిని ఉద్దేశించి భారీ ర్యాలీ నిర్వహించి ప్రార్ధన వీరుల సమావేశం అనే కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పాస్టర్ డి. సునీల్ కుమార్ మాట్లాడుతూ ఎందరో త్యాగ మూర్తుల ప్రతిఫలమే భారత స్వాతంత్ర్యం పొందిందని దేశం క్షేమంగా ఉండాలని దేశాన్ని పరిపాలించే పాలకులకు మంచి జ్ఞానాన్ని యేసు క్రీస్తు ప్రబుల వారు అనుగ్రహించి ప్రజలకు మేలు చేయుచు దేశాన్ని ఉన్నత స్థితిలో నడిపించాలని వారు కోరారు. అలాగే జై జవాన్, జై కిసాన్ అని
సైనికుల కొరకు రైతుల కొరకు ప్రత్యేక ప్రార్ధనలు చేసారు. భారతదేశం విద్య వైద్య ఆరోగ్య ఆర్థిక సామజిక రాజకీయ రంగాలలో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ సునీల్ కుమార్ బెజవాడ రవి కుమార్, మరి కొంతమంది పాస్టర్స్, విశ్వసులు, యేసురత్నం, ప్రిడిపాల్, నెహెమ్యా, ప్రవీణ్, జాషువ, స్టీఫెన్, డేవిడ్, హెూసన్నా, రూబెన్, ఏలీయా, శాంసన్, జగన్, నాతన్యేల్, ఆంటోనీ తదితరులు పెద్ద ఎత్తులో పాల్గొని ప్రార్ధనలు నిర్వహించారు.



## ఉత్తమ ఎంపీవో గా వెంకటేశ్వరరావు

**పినపాక, ఆగస్టు 15(జనంసాక్షి):**
మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన పినపాక ఎంపీవో వెంకటేశ్వరరావుకు 79 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా వేడుకల్లో భాగంగా కొత్తగూడెంలో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పినపాక మండల ఎం పి ఓ వెంకటేశ్వరరావు కి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా ఉత్తమ ఎంపీవో అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీఓ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అవార్డులు బాధ్యతలను పెంచుతాయని అన్నారు. రానున్న రోజుల్లో మండలాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానన్నారు. ఎంపీవో వెంకటేశ్వరరావు అవార్డు అందుకున్న సందర్భంగా మండల ఎంపీడీవో సునీల్ కుమార్, మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది, మండలంలో కార్యదర్శులు, మాజీ సర్పంచులు, మండల కార్యదర్శి సిబ్బంది, కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం, వివిధ పార్టీల నాయకులు, పలు సంఘాల నాయకులు అభినందనలు తెలిపారు.



79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని దేశ త్యాగమూర్తుల త్యాగాలను స్మరించుకుంటూ కొండమల్లేపల్లి తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జాతీయ పతాక ఆవిష్కరణ చేసిన తహసీల్దార్ నరేందర్. అనంతరం వారు మాట్లాడుతూ మన స్వేచ్ఛ కోసం రక్తం చిందించిన మహావీరుల అడుగు జాడల్లో నడుస్తూ దేశ అభివృద్ధికి ప్రతి పౌరుడు కృషి చేయాలని తెలిపారు. వారివెంట ఆర్ఐలు దయాకర్ రెడ్డి, శ్రీనివాస్, తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.
**జనంసాక్షి @ కొండమల్లేపల్లి.**



## ఖమ్మం అర్బన్ తాసీల్దార్ డి సైదులుకు ఉత్తమ సేవా పురస్కారం

**ఖమ్మం, ఆగస్టు 15 (జనంసాక్షి)**
79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చేతుల మీదుగా ఖమ్మం అర్బన్ మండల కేంద్రంలో తాహసిల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న డి సైదులు ఉత్తమ తహసీల్దార్ గా ఆయన అందించిన ఉత్తమ సేవలకు గాను ప్రశంసా పత్రాన్ని ఆయన అందుకున్నారు. తహసీల్దార్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించడంతో ఈ అవా ర్డు దక్కిందని అన్నారు. తహసీల్దార్‌కు అవార్డు దక్కడంతో ఆర్ఐ, కార్యాలయ సిబ్బంది అభినందనలు తెలిపారు.



## ఉత్తమ ఏఈఓ గా సిహెచ్.సాయిశ్రీజన

**తుంగతుర్తి. ఆగస్టు 15 (జనం సాక్షి)**
వ్యవసాయ శాఖలో వ్యవసాయ విస్తరణ శాఖ అధికారిగా విధులు నిర్వర్తిస్తున్న సిహెచ్.సాయి శ్రీజనకు 79వ,స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవార్ చే శుక్రవారం ఉత్తమ ఏఈఓ ప్రశంసా పత్రం అందుకున్నారు ఈ మేరకు ఆమెకు అగ్రికల్చర్ సిబ్బంది రైతులు తదితరులు అభినందించారు.



## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**పినపాక, ఆగస్టు 15(జనంసాక్షి):**
స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలను పినపాక మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహిం చారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ గోపాలకృష్ణ, ఎంపీడీవో కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ తాతారావు, రక్షక భట నిలయంలో సీఐ వెంకటేశ్వర్లు, అటవీ శాఖ కార్యాలయంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ తేజస్వి, మండల వనరుల కేంద్రంలో ఎంఈఓ నాగయ్య, వివిధ ప్రభుత్వ కార్యాలయాలు అధికారులు జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందనం సమర్పిం చారు. మహాత్మగాంధీ, అంబేద్కర్, నెహ్రూ చిత్రపటాలకు నివాళు లర్పించారు.

## టీ హౌస్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న టిజేయు జిల్లా అధ్యక్షులు షానూర్ బాబా

**భువనగిరి టౌన్,ఆగస్టు 15( జనంసాక్షి )**
యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ చౌరస్తా వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన టీ హౌస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ బాబా అనంతరం హెూటల్ యజమాని మహమ్మద్ అఫ్రోజ్ కు శుభాకాంక్షలు తెలిపారు. వారితోపాటు ఆరిఫ్ బాబా, సాజిద్ పాషా తదితరులు పాల్గొన్నారు.








**దేవరకొండ మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టులో మండల న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జ్ కె అనిత ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు చాలా ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో లిటిల్ ఫ్లవర్ అప్పర్ ప్రైమరీ స్కూల్ చిన్నారులు, స్థానిక బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు స్వాతంత్ర సమరయోధులు, ఆపరేషన్ సింధుర్ వేషధారణలు, ఎన్సీసీ, స్కౌట్,ఆటలు, పాటలు, దేశభక్తి గీతాలతో అలరించారు. ముఖ్యంగా గత మూడు రోజుల నుంచి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఆటల పోటీల బహుమతులు కార్యక్రమాలు అందర్నీ ఆకర్షించాయి.**











## మువెన్నెల జెండా రెపరెపలు

దేవరకొండ పట్టణంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ప్రభుత్వ,ప్రైవేటు విద్యాసంస్థలు, కార్యాలయాలలో శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆయా కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు. దీంతో వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. భారతమాత స్వచ్ఛ కోసం పోరాడిన సమరయోధులను సమర్థించుకున్నారు. వారి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులు



# మహనీయుల త్యాగ ఫలితమే స్వాతంత్ర్యం

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ సమీపంలో గల సూర్యాపేట పట్టణ లైట్ మోటార్ వెహికల్ డ్రైవర్స్ యూనియన్ కార్యాలయం వద్ద శుక్రవారం భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా జాతీయ పతాకాన్ని ఐఎన్టీయుసీ జిల్లా అధ్యక్షులు కాసాని పాపయ్య గౌడ్, పట్టణ లైట్ మోటార్ వెహికల్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు షేక్ షారూఖ్ ఆవిష్కరించి మాట్లాడారు. నాటి మహనీయుల త్యాగ ఫలితమే నేటి స్వాతంత్ర్య ఫలాలు అని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన మహనీయులను స్మరించుకుంటూ ముందుకు సాగాలన్నారు. యూనియన్ కార్యాలయం వద్ద ఈ వేడుకలను నిర్వహించుకోవటం ఆనందంగా ఉందన్నారు. అందరూ ఐక్యంగా ఉండి సంఘ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం




వ్యవస్థాపక అధ్యక్షులు జంగం మహేష్ అధ్యక్షులు షేక్ షారుఖ్, గోదాల సైదులు, దేవత్ చిన్ని, కప్పల ఉపేందర్, ఆర్. ఫణి, పెరుమాళ్ల ప్రవీణ్, బడుగుల చంద్రశేఖర్ యాదవ్, మొండికత్తి వెంకన్న, సిద్ధిఖ్, రత్నావత్ సైదులు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## పదవ తరగతిలో మండల టాపర్ గా నిలిచిన విద్యార్థికి పదివేల రూపాయల ప్రోత్సాహక నగదు అందజేత...

**కనగల్, ఆగస్టు 15, (జనంసాక్షి)**
మండలంలోని కురంపల్లిప్రభుత్వ ఉన్నత పాఠశాల లో విద్యను అభ్యసిస్తూ మార్చిలో జరిగిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో పులకర శ్రీకాంత్ అనే విద్యార్థి 583 మార్కులను సాధించి మండల టాపరుగా నిలిచాడు. ఇతనికి మండల విద్యాధికారి పద్మ హామీ మేరకు 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయంలో 10116 రూపాయల ప్రోత్సాహక నగదును ఎం ఈ ఓ పద్మ శ్రీకాంత్ కు అందజేశా రు. కార్యక్రమంలో విశ్రాంత హెడ్మాస్టర్ కత్తుల చంద్రశేఖర్, సీఆర్పీ తిరందాస్ సంతోష్ కుమార్, ఎం ఈ ఓ కార్యాలయం ఆపరేటర్ రఫీ, వెంకటేశ్వర విద్యాలయ కరస్పాండెంట్ బల్గూరి వెంకటేశ్వర్లు, శ్రీను ఉన్నారు.



## వి.వి రమణకు ఉత్తమ సేవ పురస్కారం

**కోదాడ, ఆగస్టు 15 (జనం సాక్షి):**
కోదాడ పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న వడ్డే వెంకటరమణకు79 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన వేడుకలలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, ఎస్పీ నరసింహా ల చేతుల మీదుగా పోలీస్ శాఖలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను ప్రశంసా పత్రం, ఉత్తమ సేవా పథకాలను అందుకున్నారు. వారికి అవార్డువరించడం పట్ల డీఎస్పీ, సీఐ, ఎస్సైలు వారిని అభినందించారు.



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని ఈసీ విద్యాసాగర్ ఆదర్శ పాఠశాలలో జాతీయ జెండా ఎగరవేసి 79వ స్వతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## సీఎం రేవంత్ చిత్ర పటానికి పాలాభిషేకం



**గుర్రంపోడు: ఆగస్టు 15 (జనంసాక్షి)**
నల్గొండ జిల్లా గుర్రంపోడ్ మండల కేందంలో పిఏసిఎస్ చైర్మన్ చనమల్ల యాదవరెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వర్ రావు చిత్ర పటానికి శుక్రవారం పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్బంగా యాదవరెడ్డి మాట్లాడుతూ తమ పదవి కాలం ముగిసిన నేపత్యంలో మరో ఆరు నెలలు పదవి బాధ్యతలు పొడిగించి, రైతులకు సేవ చేసే అదృష్టం కల్పించడం సంతోషించ దగ్గ విషయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలోవైస్ చైర్మన్ పామనుగుండ్ల వెంకన్న,డైరెక్టర్లు పొనుగోటి అర్జున్ రావు, కొమ్ము సుదర్శన్, గుండగోని సత్యనారాయణ, వెలుగు సంధ్య సత్యనారాయణ,పాలడుగు సువార్త గిరి, సాయి కుమార్, శంకర్ రమేష్, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నగదు బహుకరణ:జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు

**మునుగోడు ఆగస్టు15 (జనం సాక్షి):**
విద్యార్థులకు నగదు బహుకరించిన మునుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు. మునుగోడు మండల కేంద్రంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో 2024- 25 సంవత్సరం పదవ తరగతి వార్షిక పరీక్షలలో పాఠశాల ప్రథమ స్థానం పొందిన విద్యార్థి చొల్లేటి శ్రీనివాస్ కు నగదు బహుమతిగా పదివేల రూపాయలను పాఠశాల పూర్వ విద్యార్థి (1983- 84 ఎస్ఎస్సి బ్యాచ్ విద్యార్థి) మునుగోడు పట్టణ ప్రముఖ వ్యాపారవేత్త మిరియాల శ్రీనివాస్ అందజేశారు. అలాగే ద్వితీయ స్థానం పొందిన విద్యార్థిని పందుల శివానికి 5000 రూపాయల నగదును పాఠశాల పూర్వ విద్యార్థి,స్థానిక మునుగోడు పాఠశాలలోనే పనిచేస్తున్న సీనియర్ గణిత ఉపాధ్యాయులు కొండ్రెడ్డి సత్తిరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో దాత మిరియాల శ్రీనివాస్ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థానానికి ఎదగాలని పాఠశాల పూర్వ విద్యార్థులు పాఠశాల పురోగతికి తమ వంతు కృషి సహకారం అందించాలని కోరారు. పాఠశాలకు పాలకూరి నరసింహ గౌడ్



లక్ష రూపాయల వ్యయంతో కూడిన కంప్యూటర్,ప్రింటర్ తదితర సామాగ్రిని అందజేస్తారని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు దాత కొండ్రెడ్డి సత్తిరెడ్డి మాట్లాడుతూ తమ బ్యాచ్ 1983 -84 ఎస్ఎస్సి బ్యాచ్ గత సంవత్సరం కూడా 2023- 24 లో కూడా ప్రథమ స్థానంలో ఉత్తీర్ణులైన విద్యార్థికి బీసం శివానికి 10000 రూపాయల నగదు బహుమతి అందజేశానని ఇది ఇలాగే ప్రతి సంవత్సరం తమ బ్యాచ్ పూర్వ విద్యార్థుల చేత కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. ప్రధానోపాధ్యాయులు భూసరాజు అంజయ్య కార్యక్రమానుద్దేశించి మాట్లాడుతూ నగదు బహుమతిని సమకూర్చిన దాతలకు ధన్యవాదాలు తెలుపుతూ ఈ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధిలో ముందుకు రావాలని కోరారు. ఈ సమావేశంలో పాఠశాల ఉపాధ్యాయులు డి వెంకటేశ్వర్లు,కె రత్నయ్య, ద్రం,స్వామి,వెంకట్ రెడ్డి, కలీం, గంగావతి, అన్నపరెడ్డి,రాజేశ్వర్,బాబురావు, ప్రదీప్,విద్యాసాగర్,ఉపేందర్, సత్తయ్య, హేమలత,సబిత, మంజుల,రాజు విద్యార్థుల తల్లిదండ్రులు,తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూరు ఎస్..మండలంలోని ఘనంగా 79 స్వాతంత్ర్య వేడుకలు జరిగాయి.




హుజూర్నగర్ మున్సిపాలిటీకి అందించినటువంటి సేవలకు జిల్లా స్థాయి ఉత్తమ కమిషనర్ అవార్డును కే శ్రీనివాస్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందుకున్నారు.










## మాడ్గులపల్లి మండల వ్యాప్తంగా మువ్వన్నెల రేపరేపలు..




పెన్ పహాడ్ మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయం వద్ద ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షుడు ఒగ్గు సోమన్న 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం జాతీయ జెండాను ఆవిష్కరించారు



చందంపేట మండల కేంద్రంలోని తాహశీల్దార్ , మండల ప్రజా పరిషత్, పోలీస్ స్టేషన్ ఆరోగ్యశాఖ పశువర్ధక శాఖ, కార్యాలయంలో 79వ స్వతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు.







దేశాభివృద్ధి కోసం స్వదేశీ వస్తువులనే వాడాలని బీజేపీ జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలతరెడ్డి అన్నారు. శుక్రవారం భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బీజేపీ జిల్లా కార్యాలయంలో జాతీయ జెండా, పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీకి అండగా ప్రతి భారతీయ పౌరుడు నిలబడాలని, అందుకు స్వదేశీ నినాదమే శరణ్యమని అన్నారు.

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):



## జాతీయోద్యమ నాయకుల

# పోరాట ఫలితమే స్వాతంత్రం’

ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్, వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో ఏర్పాటుచేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమాలలో పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ బ్రిటిష్ వారు భారతీయులను బానిసలుగా చేసి రెండు వందల సంవత్సరాలు పరిపాలించారని, దేశ ఆర్థిక వనరులన్నింటినీ కొల్లగొట్టి ఆర్థిక పీల్చివేత చేశారని,వారి నుండి దేశానికి స్వాతంత్రం సంపాదించాలని సంకల్పంతో ఎందరో నాయకులు శాంతియుత మార్గంలో పోరాటం చేసి స్వాతంత్రం సంపాదించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, యువజన సంఘ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.



వేములపల్లి మండలంలో ఘనంగా 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు















మునుగోడు మండల కేంద్రం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేతుల మీదుగా ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా పలు ప్రభుత్వ కార్యాలయాలు,ప్రజా సంఘాలు,యువజన సంఘాలు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.




## ఎల్లమ్మ అమ్మవారి సన్నిధిలో జిల్లా జడ్జి ప్రత్యేక పూజలు

**కనగల్, ఆగస్టు 13 (జనం సాక్షి)**
ధర్వేశిపురం (పర్వతగిరి) శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి ఆలయంలో జిల్లా కోర్టు జడ్జి నాగరాజు కుటుంబ సభ్యులతో శుక్రవారం విచ్చేసి ప్రత్యేక పూజలు చేశారు. ఆయనకు ఆలయ సంప్రదాయ ప్రకారం ఆలయఈవో అంబటి నాగిరెడ్డి, ఆలయ అర్చకులు శ్రవణ్ కుమార్ చార్యులు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికి గోత్రనామాలతో అర్చన చేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం జడ్జి అమ్మవారికి తమ మొక్కులను తీర్చుకున్నారు. శ్రావణమాసం శుక్రవారం రోజు కావడంతో భక్తులు అమ్మవారి వద్దకు వచ్చి వడి బియ్యం, పట్టు వస్త్రాలు, కానుకలు సమర్పించుకొని తమ మొక్కులను చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజీవ్ రెడ్డి, ధర్మకర్త ప్రభాకర్, ఆలయ సిబ్బంది జె చంద్ర గౌడ్, కే ఉపేందర్ రెడ్డి, నాగరాజు, సిహెచ్ శ్రీకర్, అర్చకులు ఫణికుమార్ ఆచార్యులు, తదితరులు ఉన్నారు.



గుర్రంపోడ్ మండల కేంద్రం లోని లిటిల్ ఛాంపియన్స్ స్కూల్ లో 79 వ స్వాతంత్ర్య దినోత్స్వవాన్ని పురస్కరించుకొని వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు అలరించారు. వివిధ జాతీయ నాయకుల వేషధారణలు ఆకట్టుకున్నాయి.



సూర్యాపేట పట్టణంలోని మన అమ్మ హాస్పిటల్ లో పట్టణంలోనే అత్యంత ఎత్తులో అతి పెద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మన అమ్మ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డీఆర్.స్వరూప లక్ష్మి

## జిల్లా ఉత్తమ నాయబ్ తహసీల్దార్ అవార్డు అందుకున్న అయ్యూబ్ ఖాన్

**దేవరకొండ, ఆగస్టు 15 (జనంసాక్షి):**



79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని విధి నిర్వహణలో అంకితభావంతో పని చేస్తూ, రెవెన్యూ శాఖలో అత్యున్నతమైన సేవలు అందిస్తూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ జిల్లా ఉత్తమ నాయబ్ తహసిల్దార్ గా ప్రతిభ కనబరిచినందుకుగాను రోడ్డు మరియు భవనముల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతుల మీదుగా
మహమ్మద్ అయ్యూబ్ ఖాన్ ఉత్తమ నాయబ్ తహసిల్దార్ గా అవార్డు అందుకున్నారు. శుక్రవారం నల్గొండ జిల్లా కేంద్రంలో 79వ స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పి శరత్ చంద్ర పవార్ పాల్గొన్నారు.అవార్డు అందుకున్న అయ్యూబ్ ఖాన్ కు మిత్రులు, శ్రేయోభిలాషులు, వివిధ శాఖల అధికారులు, వివిధ పార్టీల ముఖ్య నాయకులు స్థానిక ప్రజలు తదితరులు సోషల్ మీడియాలో అభినందనలు వ్యక్తం చేశారు.

## పెన్ పహాడ్ ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక నూతన కమిటీ ఎన్నికైన కమిటీ సభ్యులు

**పెన్ పహాడ్, ఆగస్టు 15 (జనం సాక్షి ) :**



మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో సమావేశం నిర్వహించి ప్రెస్ క్లబ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులుగా ఒగ్గు సోమన్న, అధ్యక్షులుగా ధనియాకుల వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులుగా బోల్లికొండ వీరస్వామి,ప్రధాన కార్యదర్శిగా చెరువుపల్లినాగేశ్వరావు. కోశాధికారిగా నీలకంతం జయరాం.సహాయ కార్యదర్శిగా మీసాల నాగయ్య.సంయుక్త కార్యదర్శిగా షేక్ సయ్యద్.గౌరవ సలహాదారులుగా చలిగంటి పుల్లయ్య,చట్టు వెంకటేశ్వర్లు,కోడిదల రాజబాబు,నల్లగంతుల సైదులు,ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా పాలకూరి రవి. చవగాని నాగరాజు, తుమ్మ కొమ్మ సంజయ్, కీర్తి ఎలమంచయ్య, గంగారపు హరికృష్ణ., నన్నే పంగు నవీన్,కట్టెల విజయ్ కుమార్, కత్తి ఉపేందర్, మామిడి సైదులు, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఎన్నికలకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు...



తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్, సివిల్ సప్లై శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డిని, హుజూర్ నగర్ కు నూతనంగా నియమితులైన ఎస్సై బండి మోహన్ బాబు హుజూర్ నగర్ లో మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

## ఉన్నత చదువులకై ఆర్థిక చేయూత

**చింతలపాలెం (జనంసాక్షి)**



సూర్యాపేట జిల్లా,చింతలపాలెం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి,విద్యా ప్రమాణాల పెంపుకి ఎల్లప్పుడూ సహకారం ఉంటుందన్నారు.అనంతరం 10వ తరగతిలో ప్రథమ స్థానంలో నిలిచిన ముగ్గురు విద్యార్థులకు వారి ఉన్నత చదువులకై డిసిసిబి డైరెక్టర్ వేములూరి రంగాచారి,నందిరెడ్డి ఇంద్రారెడ్డి, షేక్ సొందు నగదు ప్రోత్సాహంగా దాదాపు 30 వేల రూపాయలను విద్యార్థులకు అందజేశారు.ఈ ప్రోత్సాహం ప్రతి సంవత్సరం కొనసాగుతుందని కష్టపడి చదివితే విజయాలు మీ వెంటే వస్తాయని, ఈ పాఠశాల నుండి రాష్ట్ర,జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.









హుజూర్ నగర్ ఘనంగా 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు వివిధ కార్యాలయాల్లో, ఆఫీసుల్లో, స్కూళ్లలో అధికారులు, ప్రజా ప్రతినిధులు జాతీయ జెండాను ఎగురవేశారు.

# అమర జవాన్ కుటుంబానికి ఎంపీ పరామర్శ

## ఆర్మీ జవాన్ కుటుంబానికి భరోసా

**కారేపల్లి, అగష్టు15(జనంసాక్షి) :** జమ్ముకశ్మీర్ ఎల్ఓసీ ప్రాంతంలో జరిగిన ప్రమాదంలో మృతిచెందిన ఆర్మీ జవాన్ బానోత్ అనిల్‌కుమార్ కుటుంబాన్ని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ తో కలిసి శుక్రవారం పరామర్శించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. 8 నెలల బాలుడితో ఉన్న జవాన్ భార్య రేణుకాను చూచి చలించిపోయారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా రావల్సిన అన్ని బెనిపిట్స్ త్వరిత గతిన అందేలా చొరవ తీసుకుంటానని హామీ ఇచ్చారు. జవాన్ కుటుంబ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకోని రాష్ట్ర ప్రభుత్వ పరంగా కుటుంబంలో ఉద్యోగం, 5 ఎకరాల వ్యవసాయ భూమి, ఇల్లు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటామని ఎంపీ, ఎమ్మెల్యేలో జవాన్ కుటుంబానికి భరోసా ఇచ్చారు. దేశం కోసం 13 ఏండ్ల కష్టతరమైన ఎల్‌వోసీలో పనిచేసిన బానోత్ అనిల్ కుమార్ త్యాగం మరవలేనిదన్నారు. ఉద్యమకారునికి నివాళ్లు అర్పించిన ఎంపీ,ఎమ్మెల్యేతెలంగాణ మలిదశ ఉద్యమకారుడు జడల వెంకటేశ్వర్లు మృతదేహాన్ని ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ లు సందర్శించి నివాళ్లు



అర్పించారు. తెలంగాణ ఉద్యమంలో జడల పాత్రను వారు శ్లాఘించారు.

కారేపల్లి రైల్వే స్టేషన్‌ను సందర్శించిన ఎంపీ

కారేపల్లి రైల్వేస్టేషన్ సమస్యలపై సామాజిక కార్యకర్త ఇందుర్తి సురేందర్‌రెడ్డి ఎంపీకి వినతిపత్రం అందజేశారు. డోర్నకల్ జంక్షన్ నుండి కారేపల్లి జంక్షన్ మీదిగా భద్రాచలం రోడ్ వరకు కరోనా కంటే 8 రైళ్లు నడిచేవని కరోనా తర్వాత కొన్ని రైళ్లు మాత్రమే పునరుద్దరణ చేశారని సురేందర్‌రెడ్డి తెలిపారు. ఏజన్సీ ప్రాంతంలోని రైల్వే స్టేషన్లలో అన్ని రైళ్లు హాల్ట్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై స్పంధించిన ఎంపీ, ఎమ్మెల్యే కారేపల్లి రైల్వే స్టేషన్‌ను సందర్శించి స్టేషన్‌లో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కారేపల్లిలోని కాంగ్రెస్ వాణిజ్యవిభాగం జిల్లా ఉపాధ్యక్షులు సురేందర్‌మనియార్, సూర్యతండాలో మాజీ ఎంపీపీ బానోత్ పద్మావతి గృహాలను సందర్శించి తేనీటి విందు స్వీకరించారు. ఎంపీ, ఎమ్మెల్యే వెంట మార్క్‌ఫెడ్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు బొర్ర రాజశేఖర్, సోసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, నాయకులు పగడాల మంజుల, తలారి చంద్రప్రకాశ్, ఇమ్మడి తిరుపతిరావు, మేదరి వీరప్రతాప్, బానోత్ రాంమ్మూర్తి, గుగులోత్ భీముడు, గుగులోత్ శ్రీను, అడ్డగోడ ఐలయ్య, బానోత్ హిరాలాల్, మల్లెల నాగేశ్వరరావు, మహమ్మద్ యాకూబ్, హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.






## కారేపల్లిలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

### రైతు సంక్షేమానికి కట్టుబడిన కాంగ్రెస్

**కారేపల్లి, అగష్టు15(జనంసాక్షి) :** కారేపల్లిలో సోసైటీ కార్యాలయంలో శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి రైతులు, పాలకవర్గం పాలాభిషేకం నిర్వహించారు. రైతుబంధు, వరి బోనస్ అందిస్తూ రైతుకు కొంత అండగా నిలుస్తున్న సీఎం రేవంత్ రెడ్డి చిరకాలం సీఎం గా ఉండాలని ఆకాంక్షిస్తూ నినాదాలు చేశారు. ఈసందర్బంగా సోసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడిందన్నారు. రైతుకు ఇబ్బంది కల్గగుండా అనేక పథకాలు తీసుకవస్తుందన్నారు. కారేపల్లి సోసైటీ ఆధ్వర్యంలో రైతులకు యూరియా అందుబాటులో ఉంచటానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. గాంధీనగర్‌లో ప్రత్యేక సెల్ పాయింట్ త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. సోసైటీ పాలకవర్గం పదవీ కాలంను మరో 6 నెలలు పొండిగించి సీఎం రేవంత్‌రెడ్డి రైతు సేవకు అవకాశం కల్పించారన్నారు. దీనికి పాలకవర్గం కృతజ్ఞతలు తెల్పుతుందన్నారు. ఈకార్యక్రమంలో సోసైటీ డైరక్టర్లు అడ్డగోడ ఐలయ్య, బానోత్ హిరాలాల్, కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, సురేందర్‌మనియార్, మేదరి వీరప్రతాఫ్, మల్లెల నాగేశ్వరరావు, అంగోత్ మత్రు, తాజుద్దీన్, తొగరు శ్రీను, నూనావత్ సాయికిరణ్, ఆదెర్ల రామారావు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమనేత జడల మృతి నివాళ్లు ఆర్పించిన నేతలు

**కారేపల్లి, అగష్టు15(జనంసాక్షి) :** తెలంగాణ మలి దశ ఉద్యమ నేత జడల వెంకటేశ్వర్లు (62) గురువారం రాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. మలి దశ ఉద్యమంలో అనేక ఉద్యమాలలో కేసీఆర్‌తో కలిసి జడల వెంకటేశ్వర్లు పాల్గన్నారు. కారేపల్లి ప్రాంతంలో టీఆర్ఎస్‌ను బలోపేతం చేయటంతో జడల పాత్ర ఎనలేనిది. ఆయనకు భార్య జడల వసంత, కుమారుడు కళ్యాణ్, కుమార్తె ఉన్నారు. జడల మృతదేహాన్ని శు క్రవారం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు, డీసీసీబీ మాజీ చైర్మన్ కురాకుల నాగభూషణం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ దిండిగల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే బానోత్ చంద్రావతి సందర్శించి నివాళ్లు అర్పించారు.